విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శుక్రవారం 02 మే 2025 8 పేజీలు

శ్రామికవర్గ రాజ్య స్థాపనకు

పునరంకితం కావాలి

మే డే వేడుకల్లో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మేడే స్ఫూర్తితో శ్రామికవర్గ రాజ్య స్థాపనకు ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మికుల పర్వదినం 139వ మే డే సందర్భంగా నగర ముఠా కార్మిక సంఘం, సీపీఐ, ఏఐటీయూసీ నగర సమితుల ఆధ్వర్యంలో శ్రామికజన ప్రదర్శన గురువారం నిర్వహించారు. తప్పెట్ల మోతల మధ్య గుంటూరు ఏటుకూరు రోడ్డులోని రేగుల రాఘవయ్య భవన్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన పూల కోట్ల సెంటర్, జిన్నాటవర్, పాత బస్టాండ్ మీదుగా మల్లయ్యలింగంభవన్ వరకు సాగింది. ముఠా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు చల్లా చిన్న ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ రంగు, -మిగతా 2 లో ...

'పేట'లో ఘనంగా మే డే

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : కార్మికులు హక్కుల సాధన దినోత్సవంగా మే 1వ తేదీని జరుపుకుంటారని ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. కార్మికుల పండగ దినం మేడేని పురస్కరించుకొని గురువారం సీపీఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలను పట్టణంలోని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఘనంగా చేసుకున్నారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన పలుచోట్ల ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1986 ముందు కార్మికులు వెట్టిచాకిరితో మగ్గిపోతూ రోజుకు 18 గంటలు పని చేసే వారని దీనికి వ్యతిరేకంగా అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్మికుల ప్రదర్శన పై పోలీసులు విచక్షణ రహితంగా కాల్పులు జరిపారని, ఈ మారణకాండను ప్రపంచమంతా ఖండించిందని తెలిపారు. ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీలు అనేక ఉద్యమాలు నడిపి ఎనిమిది గంటలు మాత్రమే పని చేసే హక్కును కార్మికులు దాదాపు అన్ని దేశాల్లోనూ సాధించుకున్నారని ఈ విజయానికి సూచనగానే కార్మిక సోదరులు మేడేని జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాలలో భారత కమ్యూనిస్టు పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు మాశెట్టి రమేష్‌బాబు, మహమ్మద్ అసుతుల్లా, ఏఐటీయూసీ నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు, భోగ్యం నాగులు, మెటికల శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు పరుచూరి రాజేంద్ర, లంకా గోవిందరాజులు, కరిసే మధు, మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నీలకంఠం శివప్రసాద్ తో పాటు వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మచిలీపట్నంలో ఎర్రజెండా రెపరెపలు

విశాలాంధ్ర-మచిలీపట్నం: మచిలీపట్నం నగరంలో 139వ మేడే దినోత్సవం సందర్భంగా గురువారం ఎర్రజెండా రెపరెపలాడింది. స్థానిక సీపీఐ కార్యాలయంలో మేడే జెండాను సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ ఆవిష్కరించారు, బలరాంపేటలోని కామ్రేడ్ తురక అచ్చయ్య విగ్రహము వద్ద మేడే పథకాన్ని ఏఐటీయూసీ నియోజవర్గ కార్యదర్శి ఒంటి పులి లక్ష్మణరావు ఆవిష్కరించగా, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్, ఆర్టీసీ కార్గో యూనియన్, ఆర్టీసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ స్థూపాల వద్ద మేడే జెండా ను ఆయా సంఘాల నాయకులు దుర్గారావు, దుర్గ చేతుల మీదగా జండా -మిగతా 2 లో ...

కదంతొక్కిన 'శ్రామికజనం'

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రపంచ కార్మిక పర్వదినం 139వ మేడే వేడుకలు గుంటూరు జిల్లాలో గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మిక కేంద్రాలలో మేడే సంబరాలు మిన్నంటాయి. అరుణ పతాకావిష్కరణలు, శ్రామికజన ప్రదర్శనలు, సభలు పెద్దఎత్తున నిర్వహించారు. ఎర్ర తోరణాల అలంకరణలతో జిల్లాలోని అనేక ప్రాంతాలు ఎరుపెక్కాయి. అతిథుల ప్రసంగాలు, కళాకారుల గేయాలు కార్మికవర్గాన్ని ఆలోచింపజేశాయి. గుంటూరు రేగుల రాఘవయ్య భవన్ వద్ద నుంచి ప్రారంభించిన శ్రామికజన ప్రదర్శనలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు పాల్గొనగా నగరంలోని పలు ప్రాంతాలలో అశోక్ నగర్‌లో, మిర్చి యార్డు వద్ద, బీఆర్ స్టేడియం ఆటో స్టాండ్, జీజీహెచ్ ఆటో స్టాండ్, జీజీహెచ్ అంబులెన్స్ స్టాండ్, రైల్వే ఆటో స్టాండ్ వద్ద అరుణ పతాకాలను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ ఆవిష్కరించారు. సీపీఐ జిల్లా కార్యాలయం వద్ద జరిగిన వేడుకలలో లెనిన్ విగ్రహానికి ముప్పాళ్ల నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అరుణ పతాకాన్ని జంగాల అజయ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాలలో జరిగిన కార్యక్రమాలలో జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ -మిగతా 2 లో ...

ఎర్రజెండా రెపరెపలతో

ఎరుపెక్కిన వినుకొండ

విశాలాంధ్ర-వినుకొండ : ఏఐటీయూసీ వినుకొండ ఏరియా అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం మేడే పతాక ఆవిష్కరణలు పల్నాడు జిల్లా వినుకొండలోని కార్మిక వాడవాడలలో పరిశ్రమల కేంద్రాలలో ఘనంగా ఆవిష్కరించారు. సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ. మారుతి వరప్రసాద్ అన్నారు. "మే డే" ను పురస్కరించుకొని ముందుగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద వందలాది మంది పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే పతాకావిష్కరణను భవన నిర్మాణ కార్మిక సీనియర్ నాయకులు మాజీ వైస్ చైర్మన్ సంద్రపాటి సైదా ఆవిష్కరించారు. నిర్వహించిన సభలో జిల్లా కార్యదర్శి -మిగతా 2 లో ...

శ్రామిక జన తొలి గర్జనే మేడే

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: కుటుంబాలు గడవని వేతానలిస్తూ కార్మికుల రక్తాన్ని పీల్చుకుంటున్న దశంలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన చికాగో నగర వ్యాపితంగా కార్మికులు రోజులు 8గంటలు పని కల్పించాలని పెద్దఎత్తున సాగిన ఉద్యమ ఫలితమే మేడే అని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ కోటేశ్వరరావు అన్నారు. ప్రముఖ పారిశ్రామిక కేంద్రమైన ఇబ్రహీపట్నం, కొత్తూరు తాడేపల్లి, ఫెర్రి, -మిగతా 2 లో ...

'విశాలాంధ్ర' కార్యాలయంలో ...

మెయిన్ 6లో...

(మొదటి పేజీ తరువాయి)

శ్రామికవర్గ రాజ్య స్థాపనకు పునరంకితం కావాలి

జాతి తేడా లేకుండా శ్రామిక దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నారని అన్నారు. 18 గంటల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా 8 గంటల పని దినం కావాలని 1886లో చికాగోలో ఒక మహత్తర ఉద్యమం జరిగిందన్నారు. ఆనాటి ప్రభుత్వ ధమనకాండలో చిందిన కార్మికుల రక్తం నుంచి ఎర్రజెండా ఉద్భవించిందని తెలిపారు. మరోవైపు కోటీశ్వరులు లక్షల కోట్లకు ఎగబాకుతున్నారని అన్నారు. ఏఐటీయూసీ పతాకాన్ని ముప్పాళ్ల నాగేశ్వరరావు ఆవిష్కరించగా సీపీఐ పతాకాన్ని గుంటూరు నగర కార్యదర్శి కోట మాల్యాద్రి ఆవిష్కరించారు. కార్మిక నేత జీవీ కృష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు పులి సాంబశివరావు, ఏఐటీయూసీ నగర గౌరవ అధ్యక్షులు జి.సురేష్ బాబు, అధ్యక్షులు రావుల అంజిబాబు, సీపీఐ నగర నాయకులు చల్లా మరియదాసు, నాయకులు పీవీ జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో ఎర్రజెండా రెపరెపలు

ఆవిష్కరించారు. జిల్లా సర్వోజన ఆసుపత్రి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ స్థూపం జెండాను సూపరింటెంట్ డాక్టర్ ఆశాలత, మేడే జెండాను లింగం ఫిలిప్ చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. అదే ఆవరణంలో మెడికల్స్ కాంట్రాక్ట్ వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. నేషనల్ కాలేజీ వద్ద గల ఎలక్ట్రిసిటీ పవర్ స్టేషన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ స్థూపాన్ని లింగం ఫిలిప్ ఎగరవేశారు. నగర మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి ఈశ్వరరావు జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజవర్గ సహాయ కార్యదర్శి ఓడుగు చైతన్యకుమార్, మహిళా సమాఖ్య నాయకురాలు ఓడుగు రత్నకుమారి, సీపీఐ నాయకులు మోదుమూడి నాగరాజు, మెడికల్ యూనియన్ నాయకులు బెల్లంకొండ కోటేశ్వరరావు, సీపీఐ నాయకులు తురక లక్ష్మయ్య, సిఐటియు నాయకులు బూర సుబ్రహ్మణ్యం, కరెంటు కాన్ఫరెన్స్ యూనియన్ నాయకులు మణిపాల్, సీరంశెట్టి లలిత, సీరంశెట్టి వెంకటేశ్వర రావు, సంగం రెడ్డి దుర్గాప్రసాద్, వజీర్ వడ్డాది నరేంద్ర, దుర్గాప్రసన్నుడు, దుర్గమ్మ, సంధ్యారాణి, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

కదంతొక్కిన 'శ్రామికజనం'

మేడే అంటే ఒక స్ఫూర్తి అని, కార్మికవర్గం 8 గంటల పనిదినం కోసం పోరాడి రక్తం చిందించిన చారిత్రక ఘట్టమని గుర్తుచేశారు. దేశంలోని కార్మికవర్గం ప్రాణత్యాగాలు, వీరోచిత పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత 4 లేబర్ కోడ్‌లుగా కుదించి అత్యంత దుర్మార్గంగా వ్యవహరించారన్నారు. ఈ కార్యక్రమాలలో సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు, అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్, నగర ఏఐటీయూసీ అధ్యక్షులు రావుల అంజిబాబు, నగర గౌరవ అధ్యక్షులు జి.సురేష్ బాబు, చల్లా మరియదాసు, నూతలపాటి వెంకటేశ్వరరావు, గని, పులి సాంబశివరావు, చెవుల పున్నయ్య, కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఎర్రజెండా రెపరెపలతో ఎరుపెక్కిన వినుకొండ

మారుతీ వరప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ. ఆనాడు ప్రపంచవ్యాప్తంగా కార్మికులు రోజుకు 18 గంటలు పనిచేయుచు బానిస బ్రతుకులు వెళ్లదీస్తు రెక్కాడితే కానీ డొక్కాడని శ్రామిజీవుల శ్రమ దోపిడీని నిలువరించాలని ఎనిమిది గంటల పని దినాల కోసం ప్రపంచవ్యాప్తంగా పోరాటాలు జరుగుతున్న సమయం 1886 లో చికాగో నగరంలోని హే మార్కెట్ సెంటర్లో సభ నిర్వహించుకుంటున్న కార్మికులపై పోలీసు తూటాలు ఒక్కసారిగా పేలిన నేపథ్యంలో ఏడుగురు కార్మికుల ప్రాణాలు బలైపోయాయని ఆ కార్మికుల రక్తం నుండి తడిసిన జెండాను కార్మికుల జెండాగా ఆవిష్కరించుకొనుచు ఆనాటి నుండి మేడే నాడు అశువులు బాసిన కార్మికులకు ఘనంగా నివాళులు అర్పిస్తూ ఎనిమిది గంటల పని దినాల కోసం పోరాడి విజయాలు సాధించిన విజయోత్సవ దినంగా కార్మిక వర్గం యావత్తు మేడేను జరుపుకుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి, ఏఐటియుసి నాయకులు బూదాల శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, ఏఐటీయూసీ నాయకులు రాయబారం వందనం, బూదాల చిన్న, పిన్నబోయిన వెంకటేశ్వర్లు,ఎ. పవన్ కుమార్, కొండ్రముట్ల చిన్న సుభాని, షేక్ కిషోర్, ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రేవల్ల శ్రీనివాసరావు, షేక్ నాగూర్, పారిశుద్ధ్య కార్మిక నాయకులు సంపెంగుల అబ్రహాం రాజు, శామంత పూడి సాయిబాబు, పచ్చి గొర్ల ఏసు, పొట్లూరి వెంకటేశ్వర్లు, సోడాల సాంబయ్య, కొండమ్మ, మార్తమ్మ, మరియమ్మ, కోటేశ్వరమ్మ, దేవమ్మ, రైల్వే ఆటో కార్మిక నాయకులు ఫ్రాన్సిస్ రైల్వే అధికారులు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పి. సాంబశివరావు, విన్సెంట్, షేక్ కాజా, హరిబాబు, వదలి కామేశ్వరరావు, కొప్పరపు మల్లికార్జునరావు, కారుమంచి మీరావలి, తదితరులు జండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

శ్రామిక జన తొలి గర్జనే మేడే

మైలవరం, రంగాపురం, కవులూరు, సాయన్న పాలెం తదితర ప్రాంతాలో మేడే వేడుకలలో ఆయన పాల్గొని ఎర్ర జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సిహెచ్ దుర్గా కోటేశ్వరరావు, మున్సిపల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి నరసింహారావు, అధ్యక్షులు గొల్లపూడి ప్రసాద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మేడే వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ: శ్రమ దోపిడికి వ్యతిరేకంగా తమ హక్కులను సాధిం చేందుకు చేపట్టిన ఉద్యమంలో అనేకమంది అసువులుబాసి హక్కులను సాధించుకున్న మేడే వేడుకలు నగర వ్యాప్తంగా పండగ వాతావరణంలో జరిగాయి. వాడవాడలా, వీధివీధిలో జెండా ఆవిష్కరణలు, ర్యాలీలు నిర్వహించి మేడే కార్మికుల హక్కులు వర్ధిల్లాలి అంటూ పెద్దపెటున నినాదాలతో ఎర్ర చొక్కాయిలు ధరించిన ఎర్ర దండు సందడి చేసింది. భారత కమ్యూనిస్టు పార్టీ నగర సమితి ,పలు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ మేడే వేడుకలలో ఎర్ర జెండాలు రెపరెపలాడాయి. దాసరి భవన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు ఎర్ర జెండాను ఆవిష్కరించి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నగర సహాయ కార్యదర్శి లంకా దుర్గారావు అధ్యక్షతన జరిగిన సభలో కోటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం చికాగోలో ఉద్యమం చేపట్టి 8గంటలు పని దినాలను సాధించుకున్న రోజును మేడేగా జరుపుకోవడం శుభపరిణామన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై చెంచయ్య మాట్లాడుతూ సీపీఐ 100 వసంతాల జరుపుకొనే సమయంలో మేడే వేడుకలు జరుపుకోవడం శుభపరిణామన్నారు. వివిధ రంగాలలో ఆయా సంఘాలను స్థాపించడంలో కేవలం సీపీఐ దక్కుతుందన్నారు. నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు మాట్లాడుతూ మోదీ పాలన కార్మికులకు శాపంగా మారిందని, హక్కుల సాధన కోసం దీటుగా ఎదుర్కోవాల్సిన సమయం ఆసన్నమయిం దన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై చెంచయ్య, నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, మహిళా సమాఖ్య నగర కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు కొడాలి ఆనందరావు, ఎఐవైఎఫ్ నగర కార్యదర్శి లంకా గోవింద రాజు,మహిళా సమాఖ్య నగర అధ్యక్షులు భారతి,పార్టీ నాయకులు తిప్పా బత్తుల వెంకటేశ్వరరావు,ఎస్ కె భాష, ఆదినారాయణ, ప్రజానాట్యమండలి నగర అధ్యక్షులు ఎస్కే నజీర్, డి. రమణమ్మ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లెనిన్ భవన్ :

మేడే సందర్భంగా వన్‌టౌన్‌లోని లెనిన్ వద్ద ఏర్పాటు చేసిన పార్టీ జెండాను నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు ఆవిష్కరించారు. కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు. ది క్లాత్ మూటా వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో వస్త్రాలత ప్రాంగణంలో పార్టీ జెండాను సీపీఐ నగర్ కార్యదర్శి జి. కోటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, ఏఐటీయూసీ నాయకులు కె.ఆర్ ఆంజనేయులు, మూలి సాంబశివరావు , చీపుళ్ళ సత్యనారాయణ, మూటా కార్మిక సంఘం నగర అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి , చొప్ప శ్రీరామ్ చంద్ర మూర్తి, డిప్యూటీ కార్యదర్శి బత్తుల తిరుపతయ్య, నగేష్, రాము, శ్రీనివాసరావు, ప్రజానాట్యమండలి నాయకులు ఆర్. పిచ్చయ్య పాల్గొన్నారు.

5వ డివిజన్‌లో ... 5వ డివిజన్‌లో పార్టీ జెండాను డివిజన్ కార్యదర్శి కొడాలి ఆనందరావు ఆవిష్కరించి కార్మికులకు శుకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి బంగారు రంగరావు, సభ్యులు తాటిశెట్టి సత్యనారాయణ, కనకరావు, పి నరసయ్య, పి శ్రీను, నరసయ్య, కె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

6వ డివిజన్‌లో... 6వ డివిజన్‌లోని యువజన గ్రంథాలయం వద్ద పార్టీ జెండాను నాయకులు కొయ్యని ఎర్రయ్య ఆవిష్కరించారు. బ్రహ్మానందరెడ్డి నగర్ 3వ లైన్ వద్ద, చలసాని చౌక్ వద్ద పార్టీ జెండాను కాసుల పద్మావతి , అప్పలబోతు రాము ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు ఇజ్జాడ లక్ష్మీ, డివిజన్ కార్యదర్శి పడాల కనకరావు, రంగా శ్రీను, ఆజాన పాపినాయుడు, ముగజ వెంకటర మణ, ఏల్చి లక్ష్మన్న, పడాల దుర్గావు, లాల్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

50వ డివిజన్‌లో... 50వ డివిజన్ గొల్లపాలెంగట్టు వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, స్థానిక పార్టీ నాయకులు మోకా దుర్గారావు, పిట్ట అప్పారావు, బండ్ల నరసింహారావు, కాగితాల కనకారావు, ధనంజ కుమార్, కొక్కల గడ్డ సత్యనారాయణ, సయ్యద్ అకీమ్, వాసు పాల్గొన్నారు.

విజయవాడ టాక్సీ సొసైటీ... విజయవాడ టాక్సీ సొసైటీ ఆధ్వర్యంలో చండ్ర రాజేశ్వరరావు విగ్రహం వద్ద మే డే వేడుకలు జరిగాయి. తొలుత చండ్ర రాజేశ్వర రావుకి నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు పూలమాలవేసి, అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శి వెంకట సుబ్బయ్య, నగర కార్యదర్శి మూలి సాంబశివరావు, టాక్సీ సొసైటీ అధ్యక్షులు కంచర్ల నాగేశ్వరరావు, జల్లి చిన్న, నూకరాజు, వీతా రాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

43వ డివిజన్‌లో ... 43వ డివిజన్ ఊర్మిళానగర్‌లోని ఆటోవర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ పతాకాన్ని, జి. కోటేశ్వరరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి లంకా దుర్గారావు, నక్కా వీరభద్రరావు, ఆటో వర్కర్స్ యూని యన్ నాయకులు మాగం ఆత్మారాం, ఎస్కే గాలిషా, బాబు, చిరంజీవి, తిరుపతి రెడ్డి, కంచర్ల భార్గవ్ , ఎస్కే ఉస్మాన్, సుబ్బారెడ్డి, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎం. సాయి కుమార్, డివిజన్ పార్టీ సహాయ కార్యదర్శి ఎర్ర సాని జోసెఫ్‌లు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

విశాలాంధ్ర-నందిగామ: ఎందరో మహనీయుల కృషి ఫలమే మే డే అని నందిగామ నియోజకవర్గ సిపిఐ కన్వీనర్ కొందూరు సుబ్బారావు అన్నారు. గురువారం మే డే సందర్భంగా స్థానిక సెంటర్ రాజేశ్వ రరావు భవన్ వద్ద సీపీఐ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి జెండా ఎగరవేసి ఘనంగా మేడే కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఉప్పుటూరి అరుణ్ కుమార్, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కట్టా చామంతి, పట్టణ కార్యదర్శి షేక్ మౌలాలి, సీనియర్ నాయకులు పోలినీడి నాగభూషణం, రాంబాబు,ఏఐవైఎఫ్ నియోజకవర్గ నాయకుడు ఎం ఈశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

కంకిపాడులో మే డే వేడుకలు

విశాలాంధ్ర-కంకిపాడు: కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించిన రోజే మే డే అని జిల్లా సీపీఐ కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు అన్నారు. కంకిపాడు మండలంలోని ఈడుపుగల్లు లో మే డే సందర్భంగా జెండా ను ఆయన ఆవిష్కరించారు. ఇందులో సీపీఐ గ్రామ కార్యదర్శి బండి వెంకటరత్నం, సీనియర్ నేత మర్రి ముత్యాలు, నేతలు బండి ప్రేమ్ కుమార్, నండూరి సురేష్ పాల్గొన్నారు.

ఉప్పులూరులో

మండలంలోని ఉప్పులూరు లో .. మే డే వేడుకలలో భాగంగా సీనియర్ నేత పోతురాజు నాగేశ్వరరావు జెండా ను ఆవిష్కరించారు. మంచాల బాలస్వామి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నేటితరం ఉపాధ్యాయులకు ఆదర్శనీయుడు చావ కోదండరామయ్య

విశాలాంధ్ర-వీరులపాడు : వీరులపాడులో గురువారం విశ్రాంత హెచ్ఎం చావ కోదండరామయ్య సంస్మరణ సభ ఆయన కుమార్తె చావా సుధారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉపాధ్యాయ వృత్తి ధర్మాన్ని క్రమశిక్షణ, నిబద్ధతతో నిర్వహించిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చావ కోదండరామయ్య (మాస్టారు) నేటి తరం ఉపాధ్యాయులకు ఆదర్శనీయులని పేర్కొన్నారు. గ్రామస్తులు ఆత్మీయులు బంధువులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పలువురు మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత ఆయనకు దక్కుతుందని అన్నారు. వీరులపాడు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని అదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించారని కొనియాడారు. మే డే సందర్భంగా చావ సుధారాణి తాతగారైన చావ సాంబయ్య రచించిన శ్రమశక్తి, విజ్ఞాన వెలుగులు పుస్తకాలను రిటైర్డ్ లైబ్రరియన్ కమలమ్మ, మాజీ ఎంపీపీ పాటిబండ్ల జైపాల్, మాజీ సర్పంచ్ వట్టికొండ చంద్రమోహన్, కామ్రేడ్ వట్టి కొండ పార్థసారథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రకాష్ రావు, ఎక్సైజ్ శాఖ విశ్రాంత అసిస్టెంట్ సూపరింటెండెంట్ సత్యనారాయణ , వట్టి కొండ పార్థసారథి, ఆలూరి దుర్గయ్య, చావ కోటేశ్వరరావు, వాసిరెడ్డి కిషోర్, వాసిరెడ్డి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : అఖిల భారత యువజన సమాఖ్య 17వ జాతీయ మహాసభల ను విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి లంకా గోవింద రాజులు అన్నారు. జగ్గయ్య పేట ఆర్టీసీ డిపో ఎదుట గల సంఘ కార్యాలయం పిల్లల మర్రి భవన్లో జాతీయ మహాసభల వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మే నెల 15 నుండి 18 వరకు తిరుపతి నగరంలో జాతీయ మహాసభలను నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు, కరిసె మధు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఉప్పుటూరి అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఫహల్గావ్ ఉగ్ర దాడి, ప్రధాన మంత్రి రాకతో ఆర్పీఎఫ్,జీర్పీఎఫ్ బృందాలు రైల్వేస్టేషన్లో గురువారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. విజయవాడ రైల్వే జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ఆదేశాలు మేరకు, రైల్వే డిఎస్పి జి.రత్నరాజు నేతృత్వంలో ఆర్పీఎఫ్,జీర్పీఎఫ్ బృందాలు రైల్వేస్టేషన్‌లో గవర్నమెంట్ రైల్వే పోలీసు(జిఆర్పి) సిఐ జె.వెంకట రమణ నేతృత్వంలో తనిఖీలు నిర్వహించారు. సిఐ జె.వెంకట రమణ మాట్లాడుతూ ఉన్నతాధికారుల అదేశాలు మేరకు ఈ తనిఖీలు నిత్యం చేడుతున్నామన్నారు.

సెల్‌ఫోన్లు చోరీలు చేస్తున్న పాత నేరస్థుడు అరెస్ట్

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ప్రయాణికులకు చెందిన విలువైన సెల్‌ఫోన్‌లను చోరీలు చేసే పాత నేరస్థుడను అదుపులోకి తీసుకుని దాదాపు లక్షా 10 వేలు విలువ గత రెండు ఐ ఫోన్స్ స్వాధీనం చేసుకుని నిందుతుడిన అరెస్ట్ చేయటం జరిగిందని గురువారం ప్రభుత్వ రైల్వే పోలీసు సీఐ జెవి రమణ తెలిపారు. బుధవారం రాత్రి రైల్వేస్టేషన్‌లో తనిఖిలు నిర్వహిస్తుండగా 10వ నెంబర్ ప్లాట్‌ఫామ్ వద్ద ఒక వ్యక్తి తమను చూసి పారిపోతుండగా అదుపులోకి తీసుకుని తనిఖి చేయగా రెండ ఐ ఫోన్‌లు లభించాయన్నారు. నిందుతుడిని విచారణ చేయగా కేరళ రాష్టానికి చెందిన దీపేష్ ఎమ్.ఎస్(37) గతంలో కుడా ప్రయాణికులకు చెందిన విలువైన సెల్‌ఫోన్‌లను చోరీలు చేసే పాత నేరస్థుడని విచారణలో తెలిందన్నారు.నిందుతుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారని సిఐ తెలిపారు..

వాడవాడలా రెపరెపలాడిన ఎర్రజెండా

విశాలాంధ్ర-గుడివాడ : పట్టణంలో మేడే వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. వాడవాడలా ఎర్రజెండా రెపరెపలాడింది. స్థానిక నెహ్రూచౌక్ సెంటర్‌లో, నూతన పురపాలక సంఘ కార్యాలయం, పోస్టాఫీసు సెంటర్, సిడ్లబూసి గోడౌన్, మార్కెట్ యార్డు, సివిల్ సప్లైల వద్ద ఏర్పాటు చేసిన కార్మిక జెండాను ఏఐటీయూసీ, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాశ్‌బాబు, చింతలూరి సత్యనారాయణ, దుంపల వెంకటనరసింహారావు, రంగారా వులు జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో హమాలిస్ జిల్లా కార్యదర్శి దుంపల వెంకటనరసింహారావు, ఎం. పద్మారావు, కె.శ్రీను, భూషయ్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కార్మికులు ఐక్యతతోనే హక్కుల సాధన – సీపీఐ గుడివాడ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి కార్మికులు ఐక్యతతో ఉంటేనే తమ హక్కుల సాధన సాధ్యమవుతుందని ఏఐటీయూసీ నాయకులు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఏలూరురోడ్డులోని సిపిఐ సెంటర్ వద్ద, స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు గూడపాటి ప్రకాష్‌బాబు, మేడే జెండాలను ఎగురవేసారు. సీపీఐ నేతలు గుడిపూడి బాబూరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ఏరియా అసుపత్రిలో

ప్రపంచ కార్మిక 139వ దినోత్సవ మేడే వేడుకలను ప్రభుత్వ ఏరియా అసుపత్రిలోని ఏఐటీయూసీ శానిటేషన్ కార్మికుల ఆధ్వర్యంలో జరిగాయి. మేడేను పురస్కరించుకుని వాడవాడలా ఎర్రజెండా రెపరెపలాడింది. స్థానిక నెహ్రూచౌక్ సెంటర్‌లో, నూతన పురపాలక సంఘ కార్యాలయం, పోస్టాఫీసు సెంటర్, కార్మికులు ఏర్పాటు చేసిన కార్మిక జెండాను అసుపత్రి సుపర్‌డెంట్ ఇందిరాదేవి, ఏఐటీయూసీ, సీపీఐ ఏరియా కార్యదర్శి గూడపాటి ప్రకాశ్‌బాబులు జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రమణమ్మ నాగులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికుల ర్యాలీ

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : మే డేను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ దోనేపూడి శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక బలుసుపాడు రోడ్డులోని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం నుండి కార్మికులు పెద్ద సంఖ్యలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాత బి.వ. యూనియన్ కార్యాలయం వద్ద జిల్లా కార్యదర్శి డొనేపూడి శంకర్, ఎన్టీఆర్ సర్కిల్లోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న సీపీఐ జెండాను పట్టణ కార్యదర్శి జూనే బోయిన శ్రీనివాసరావు, ఏఐటీయూసీ జెండాను వాసు, పర్మినెంట్ వర్కర్స్ యూనియన్ జెండాను మస్తాన్, కోదాడ రోడ్డులోని సీపీఐ కార్యాలయం వద్ద జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, కార్మికనగర్‌లోని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద అధ్యక్షులు నీలకంఠం శివప్రసాద్, ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించారు. ఆర్టీసీ డిపో వద్ద జగ్గయ్యపేట ఎమ్మెల్యే పిల్లలమర్రి వెంకటేశ్వర్లు విగ్రహానికి మరియు మహ్మద్ మన్సూర్ స్మారక స్థూపం ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన కూడా చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు అంబోజి శివాజీ, మాశెట్టి రమేష్ బాబు, మహమ్మద్ అస్సతుల్లా, భోగ్యం నాగులు, మెటికల శ్రీనివాసరావు, కరిసే మధు, వీర్ల శ్రీను, జోజి,మల్లయ్య, గ్యాస్ కంపెనీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏసు, కనకయ్య, జయ రాజు, కొండ, ప్రభాకర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వాసు, వెంకట నారాయణ,ప్రసాద్, బిక్షం, మస్తాన్, ప్రభాకర్, నరసింహారావు, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు బాణాల చారి, వీరయ్య, సత్యనారాయణ, దేవయ్య పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు గోగుల సీతారాములు, రవి కుమార్, దాసరి రాంబాబు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ మే డే కార్యక్రమాలన్ని ఏ ఐ టి యు సి నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే

విశాలాంధ్ర-గన్నవరం : కార్మికులు పోరాడి హక్కు సాధించుకు రోజే మేడే అని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు అన్నారు. గురువారం మేడే సందర్భంగా బుద్దవరం రోడ్డులో ఆటోస్టాండ్ వద్ద ఏఐటీయూసీ అనుభంద సంస్థ ఆటో వర్కర్ల యునియన్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు కొండా వీరస్వామి జెండాను ఎగుర వేశారు. అమరుల చిత్రపటానికి ఎంపీటీసీ పడమట రంగా రావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి, అధ్యక్షులు ఎన్ లాజర్, వైస్ ప్రెసిడెంట్ తాడిశెట్టి రాములు, కట్టవరపు విజయారావు, ఎస్ వెంకట నారాయణ, సుబ్బారావు, నాగరాజు, ఆటోవర్కర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో...

కార్మికులు పోరాడి హక్కు సాధించుకున్న రోజే మేడే అని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు అన్నారు. గురువారం మేడు సందర్భంగా గన్నవరం బుద్దవరం రోడ్డులో ఆటో స్టాండ్ వద్ద ఏఐటియుసి అనుభంద సంస్థ ఆటో వర్కర్స్ యునియన్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు కొండా వీరస్వామి జెండాను వేగుర వేశారు. అమరుల చిత్ర పటానికి యంపిటిసి సభ్యులు పడమట రంగారావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి, అధ్యక్షులు ఎన్ లాజర్, వైస్ ప్రెసిడెంట్ తాడిశెట్టి రాములు కట్టవరపు విజయం రావు ఎస్ వెంకట నారాయణ సుబ్బారావు నాగరాజు ఆటో వర్కర్లా యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

గంపలగూడెం మండలంలో

విశాలాంధ్ర -గంపలగూడెం : మేడే వేడుకలు గంపలగూడెం మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి షేక్. నాగుల్‌మేరా ఆధ్వర్యంలో ఆర్లపాడులో జండా ఆవిష్కరించారు. ఊటుకూరులో పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు సిద్ది. వైకుంఠరావు జెండాను ఆవిష్కరించారు. ఏఐటీయూసీ నాయకులు షేక్ జాని ఎర్రజెండా ఆవిష్కరించారు. ఊట్కూరు బస్టాండ్ సెంటర్లో సీనియర్ నాయకులు మల్లాది. కృష్ణ జండా ఆవిష్కరించారు. తోటమూలలో శాఖ కార్యదర్శి షేక్. కరిముల్లా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి గౌర్రాజు రామకృష్ణ పాల్గొన్నారు. నవ్యాంధ్ర టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ మేడే సందర్భంగా జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులు షేక్ అజీజ్, అధ్యక్షులు సిహెచ్ నాగేశ్వరావు, ఉపాధ్యక్షులు సర్దార్, కార్యదర్శి బాజీ, ట్రెజరర్ రావుల సాయి, కృష్ణ, నిజనిర్ధారణ కమిటీ సంఘం నాయకులు రఘు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను హరిస్తున్న మోదీ : పెద్దు వాసుదేవరావు

విశాలాంధ్ర-గన్నవరం : కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను నేటి పాలకులు కాలరాస్తున్నారని కార్యదర్శి పెద్దు వాసుదేవరావు విమర్శించారు. గురువారం మేడే సదర్భంగా గన్నవరం సీపీఐ ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించారు. బుద్దవరం నాయకులు చింతపల్లి పాపారావు స్థూపం వద్ద ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, దావాజీగూడెం గొంది వెంకటేశ్వరవు స్థూపం వద్ద ముక్కామల ఉమామహేశ్వరవు అల్లాపురం పామర్తి సుబ్బారావు స్థూపం వద్ద కామ్రేడ్ బండారు లక్ష్మయ్య, కొలుసు రాఘవులు స్థూపం వద్ద నందం బసశ్వరవు, దావాజీగూడెం చంద్ర రాజేశ్వరరావు స్థూపం వద్ద కాట్రగడ్డ రామ చంద్ర జోషి, కొసరాజు శివరామకృష్ణ స్థూపం వద్ద మంచికంటి సాంబయ్య, రాజీవ్ కాలనిలో కామ్రేడ్ కంభంపాటి వెంకటరత్నం స్థూపం వద్ద కామ్రేడ్ కట్టావరపు విజయరావు, సుబ్బారావు నగర్‌లో కంభంపాటి రాం బ్రమ్మం స్థూపంవద్ద పి శంకరావు, గన్నవరం సీపీఐ కార్యాలయంపై కాట్రగడ్డ రామచంద్ర జోషి, అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కామల ఉమామహేశ్వరవు, కాట్రగడ్డ రామచంద్ర జోషి, పెద్దు రామకృష్ణ, మంచికంటి సాంబయ్య, నూతక్కి మోహనరావు, సర్పంచి బడుగు బాలమ్మా, మరియదాసు, నూతక్కి మోహనరావు, పి శంకరవు, నందం బశేశ్వరరావు, కట్టవరపు విజయరావు, పి శంకరావు, కట్టవరపు బెనర్జీ చాగంటిపాటి భవాని ప్రసాద్, చాగంటిపాటి అశోక్ కుమార్, గోగం దనబాబు ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.

వాడ వాడలా మే డే

విశాలాంధ్ర-ఘంటసాల: వాడవాడలా మేడే గురువారం ఘనంగా నిర్వహించారు. గోగినేని పాలెంలో సీపీఐ స్మారక చిహ్నం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కుంపటి వెంకటేశ్వరరావు ఎర్రజెండా ను ఎగురవేశారు. మాజీ సర్పంచ్ అత్తలూరు గోపాలకృష్ణ మాట్లాడారు. సీపీఐ నియోజవర్గ కార్యవర్గ సభ్యులు కొడాలి నాగమల్లేశ్వరరావు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

మే డే పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : మేడే పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ హక్కుల సాధనకై శ్రమజీవులుఐక్యంగా పోరాడాలని సీపీఐ కృష్ణా జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్బాబు పిలుపుని చ్చారు. అవనిగడ్డ నియోజకవర్గంలోని అన్ని గ్రామశాఖల్లో మేడే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామశాఖల కార్యదర్శులతో కలిసి ప్రసాద్బాబు పార్టీ జెండాను ఆవిష్కరిం చారు. చల్లపల్లి విద్యుత్‌శాఖ కార్యాలయం వద్ద జెండా ఎగుర వేసిన అనంతరం ప్రసాద్‌బాబు మాట్లాడుతూ, 1886లో 8 గంటల పనిదినం కోసం కార్మికులు రక్తతర్పణ చేసి 138 సంవత్సరాలు గడిచాయన్నారు. ఈ కార్యక్రమాల్లో రైతుసం ఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లు పెద్ది రత్నకుమారి, హనుమానుల రాణీకుమారి, ఉప్పాల సాంబశివరావు, అట్లూరి వెంకటేశ్వరరావు, నక్కా శ్రీనివాసరావు, కొల్లూరి శ్రీధర్, మల్లుపెద్ది రాజా, ఆర్ఎంపీ శేషు తదితరులు పాల్గొన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలు చల్లపల్లితోపాటు పలు ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి.సీఐటీయూ, సీపీఎం నాయకులు, భవన నిర్మాణ కార్మికులు, ఆటో, రిక్షా కార్మికులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను కాపాడుకోవాలి

విశాలాంధ్ర-ఏ కొండూరు : ఎన్నో ఉద్యమాలు చేసి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నేటి పాలకులు రద్దు చేసి పాల కులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను మారుస్తు న్నారని, కేంద్ర ప్రభుత్వానికి కార్మిక హక్కులపై చిత్తశుద్ధి లేదని చట్టాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు మేకల డేవిడ్ కార్మికులకు పిలుపునిచ్చారు. మండలం చీమలపాడు మెయిన్‌రోడ్‌లోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద అరుణపతాకాన్ని ఆవిష్క రించి ఆయన మాట్లాడారు. పాలకుల అస్తవ్యస్త నిర్ణయాలతో కార్మికులను మోసం చేస్తున్నారని కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేయాలని హక్కు లను మనమే కాపాడుకోవాలని అన్నారు. మత్రియా తండా శివారు బీసీ కాలనీ వద్ద సీపీఐ మండల కార్యదర్శి ముచ్చింతల వెంకటేశ్వరరావు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో సీపీఐ నాయకులు పంబి మోహన్‌రావు, ఎస్‌కె కరీ ముల్లా. మల్లూరు పెద్దబాబు. మేకల రవితేజ అమర్లపూడి ఖాదర్ బాబు దయ్యాల దాసు. ముచ్చింతల శ్రీను భూక్య చిట్టెమ్మ దయ్యాల సుజని తదితరులు పాల్గొన్నారు

శ్రమచేద్దాం శ్రమను గుర్తిద్దాం : ఉమాకాంతం

విశాలాంధ్ర-గూడూరు: మండలంలోని కప్పలదొడ్డి, ఆకులు మన్నాడు, పోలవరం గ్రామాల్లో శ్రమ చేద్దాం శ్రమను గుర్తిద్దాం శ్రమను గౌరవిద్దామని సీపీఐ పెడన నియోజకవర్గ కార్యదర్శి ఉమాకాంతం అన్నారు. ముందుగా కప్పలదొడ్డి పార్టీ ఆఫీస్ దగ్గర జండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల కార్యదర్శి యక్కల పీతాంబరధరరావు, కప్పలదొడ్డి కార్యదర్శి నున్న హేమ సుబ్రహ్మణ్యం, ఆకులు మన్నాడు కార్యదర్శి బట్ట కోట సుబ్రహ్మణ్యం, పేరిశెట్టి విజయ్‌కుమార్, నున్న ఈశ్వరరావు, కప్పలదొడ్డి శాఖ ఆకులమన్నాడు శాఖ,

నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పామర్రులో...

విశాలాంధ్ర-పామర్రు : ఆటోవర్కర్ ఆధ్వర్యంలో మే డే వేడుకలలో ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా పా ల్గొని అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన ఆటో కార్మికులను ఉద్దేశించి కార్మిక దినోత్సవవేడుకలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ఆటో డ్రైవర్ గా మారి ఆటో రిక్షా నడిపి ర్యాలీ చేశారు.

మొవ్వ మండలంలో 'మే' డే వేడుకలు

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి సెంటర్లో ఏఐటీ యూసీ స్థూపం వద్ద పతకాన్ని ముఠా కార్మికుడు అద్దంకి వెంకటేశ్వరరావు, సీపీఐ స్థూపం వద్ద పతకాన్ని కూచిపూడి శాఖా కార్యదర్శి కొండా నాగేశ్వరరావు ఎగుర వేశారు. కూచి పూడి- పెదపూడి సెంటర్లోని కాంచనరావు సీపీఐ భవనంలో పామర్రు నియోజకవర్గ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు పార్టీ పతాకాన్ని ఎగురవేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో శ్రీ బాలా త్రిపుర సుందరి ముఠా వర్కర్స్ యూనియన్ (ఏఐటీ యూసీ) అధ్యక్ష కార్యదర్శులు జి సోమయ్య, పామర్తి శ్రీనివాస రావు, టిడిపి సీనియర్ సభ్యులు పేరుమోని గాంధీ, ముఠా కార్మికులు పాల్గొన్నారు. మంత్రిపాలెం దోనేపూడి దత్తు స్తూపం వద్ద మాజీ ఎంపీటీసీ మద్దులవెంకటేశ్వరరావు, కాజలోని కోదాటిగోపాలకృష్ణయ్య స్తూపం వద్ద శాఖా కార్యదర్శి నందం వెంకటేశ్వరరావు, కోసూరుబొద్దులూరి జగన్మోహనరావు స్తూపం వద్ద పామర్రు నియోజకవర్గ సహాయ కార్యదర్శి చందోలు నాగేశ్వరరావు, కోసూరు వేములపల్లి వెంకట కృష్ణయ్య స్తూపం వద్ద శాఖా కార్యదర్శి బొరుకాటినరసింహారాజు, పెదముత్తేవి కాకర్ల గోపీచంద్ స్తూపం వద్ద సభ్యులు లింగమనేని వెంకటేశ్వరరావు, భట్లపెనుమర్రు చలసాని వాసుదేవరావు స్తూపం వద్ద సభ్యుడు మొవ్వ సుబ్బారావు, గ్రామాలలోని స్తూపాలవద్ద పతాకాలనుఎగురవేసి మే డే విశిష్టతను వివరిం చారు. సీపీఎం ఆధ్వర్యంలో పెదపూడి, మొవ్వ, కాజ గ్రామా లలో మండల కార్యదర్శి శీలం నారాయణరావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.

ప్రపంచ కార్మికుల మేడే

విశాలాంధ్ర-తిరువూరు: ప్రపంచ కార్మికుల మేడే సంద ర్భంగా సుంకర వీరభద్ర భవనం (సీపీఐ) కార్యాలయంలో గురు వారం సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య సీపీఐ జండా ఆవిష్కరించారు. సీపీఐ నాయకులు పేట రామారావు, సుంకర వీరభద్రరావు విగ్రహాలకు పూలమా లవేసి పుష్పగుత్యాలు సమర్పించారు. ఆటో స్టాండ్ వద్ద ఏఐటీయూసీ ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ హసన్,చీరాల సెంటర్ ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, బోసుమ సెంటర్లో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్.కె నాగుల్ మీరా (కార్పెంటర్), మసీద్ సెంటర్ సీపీఐ పతకాన్ని పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, సీతామ హాలక్ష్మి సెంటర్ పల్లపు మురళి పథకాన్ని ఎగరవేశారు. పట్టణ పరిధిలో మేడే సందర్భంగా జండా ఆవిష్కరణకు రంగస్థలం నాయకుడు రామారావు, ప్రసాదు, సీపీఐ మాదాసు ప్రసాద్, ఎస్.కె నాగోల్, నరసింహారావు, సునీలు, ఎస్‌కే ఫరూక్,

నవీన్, ఆటో యూనియన్ ఉదయ్, రామకృష్ణ, వెంకటేశ్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సైతం మేడే సంబరాలు

విశాలాంధ్ర-తిరువూరు రూరల్: మేడే సందర్భంగా పెద్దవరం గ్రామ బస్టాండ్ సెంటర్‌లో గురువారం ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు సీపీఐ పతాకాన్ని ఆవిష్కరించారు. చిలుకూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము కార్మికుల హక్కులను కాలరాస్తుందని, కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కాపాడుకుంటూ వారి హక్కులకై ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పెద్దవరంలో మేడే సందర్భంగా సీపీఐ జండా ఆవిష్కరణకు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తూము కృష్ణయ్య, సీపీఐ నాయకులు పగిడిమల్లి రవి, ఎన్ వనమాలి, మారిపోగు పుల్లయ్య,కస్తూరి, కృష్ణయ్య, నాగరాజు,కృష్ణశివ, పెద్ద ఎత్తున వ్యవసాయ కార్మికులు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

పెడనలో...

విశాలాంధ్ర-పెడన: పట్టణంలో మేడే ఘనంగా నిర్వహిం చారు. మేడే సందర్భంగా బ్రహ్మపురం వివేకానంద పార్కు స్తూపం వద్ద సీపీఐ నాయకుడు కట్టా. హేమసుందరరావు రెడ్ ఫ్లాగ్ ఎగరవేశారు. ఈ సందర్భంగా కట్టా హేమ సుందరావు మాట్లాడుతూ చికాగో నగరంలో దాదాపు ఒకటిన్నర శతాబ్దం క్రితం సాధించుకున్న కార్మిక హక్కుల దినోత్సవం మేడే అని అన్నారు. కార్మికులు ఐక్యంగా హక్కుల కోసం పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెడన సిపిఐ పార్టీ కార్యదర్శి తుమ్మా చిన కొండయ్య, మాజీ వైస్ చైర్మన్ బళ్ళ. గురునాథరావు, గుత్తి పూర్ణచంద్ర రావు,బూసం. బాలసుబ్రమణ్యం, ఇనుమర్తి. శ్రీను, రావూరి భాస్కర్ రావు, లక్ష్మీ శ్రేష్టి ప్రసాద్,కుర్మా విగ్నేశ్వర రావు, బట్ట రవీంద్ర, పడవల కోటిలింగం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా నిలుస్తాం : ఎమ్మెల్యే మండలి

విశాలాంధ్ర-అవనిగడ్డ: కార్మికులకు ఏ సమస్య వచ్చినా అండగా నిలుస్తామని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం అవనిగడ్డలోని రాజీవ్ సెంటర్ ఆటోస్టాండ్ వద్ద మేడే వేడుకలు ప్రభురామ్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మేడే పతాకం ఆవిష్కరించి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

మే డే అంటే కార్మికులు త్యాగఫలితమే

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఎందరో కార్మికులు త్యాగఫలితమే కార్మికులు దినోత్సవానికి నాంది పలి కిందని సీపీఐ నాయకులు పామర్తి సత్యనారాయణ అన్నారు. గురువారం పెనుమత్సల్లో సీపీఐ జెండా ఎగురవేసి దివంగత నాయకులకు నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా మంటాడ

వీరంకిలాకు కృష్ణాపురంలో తాపీ మేస్త్రీలు ముఠా కార్మికులు అరుణ పతాకం ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో గొట్టిపాటి నాగేశ్వరరావు నియోజకవర్గ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు కూచిపూడి కార్యదర్శి కొండా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రపంచ కార్మిక దినం వర్ధిల్లాలి

విశాలాంధ్ర-వీరులపాడు : వీరులపాడులో మేడే సంద ర్భంగా కార్మిక దినోత్సవాన్ని. గురువారం సీపీఐ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కామ్రేడ్ వట్టికొండ నాగేశ్వరరావు, కామ్రేడ్ పాటిబండ్ల కోదండరామయ్య స్మారక స్తూపం వద్ద మాజీ సర్పంచ్ సీనియర్ కమ్యూనిస్ట్ శ్రీ అల్లూరి దుర్గయ్య, ఎంపీటీసీ కామ్రేడ్ మండూరి ప్రకాశరావు జెండా ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు వట్టి కొండ చంద్రమోహన్, వాసిరెడ్డి రాధాకృష్ణ, సుంకర నరసింహ రావు, పాటిబండ్ల కోదండరావు, షేక్ సర్దార్ సాహెబ్, షేక్ గుల్ మొహమ్మద్, చేకూరి బుజ్జి అది శ్రీను పాలపర్తి సుధాకర్ పాలపర్తి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కంచికచర్లలో మేడే వేడుకలు

విశాలాంధ్ర-కంచికచర్ల : పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూ ఎస్, సిపిడబ్ల్యూఎస్ కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో కంచికచర్ల మండల ఆఫీస్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఏఐటీ యూసీ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు రామశెట్టి రామకృష్ణ పతాక ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో జిల్లా యూనియన్ ప్రధాన కార్యదర్శి జీవీ నరసింహ రావు, ఇతర కార్మిక సభ్యులు శేషం ప్రసాద్, పత్తిపాటి సువర్ణ కుమార్, సుబ్బారావు, అనంత వేణు, థామస్, నాని, ఆంటోనీ రాజు, జీవన్ కుమార్, శేఖర్, మల్లేష్, ఎలమందరావు, రాజేంద్ర ప్రసాద్, విజయ్ కుమార్, రమేష్ బాబు, ఆనంద రావు, రాజా, వెంకటేశ్వరరావు, వెంకయ్య, తరుణ్, నాగయ్య, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, నవీన్ ,బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా అరుణపతాక రెపరెపలు

విశాలాంధ్ర-విస్సన్నపేట : విస్సన్నపేటలో మేడేను పురస్కరించుకుని వాడవాడలా ఎర్రజండాలతో కార్మిక వర్గాలు ప్రదర్శనలు చేశాయి. సిపిఐ, ఏఐటీయూసీ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక ఏఐటీయూసీ కార్యాలయం నుంచి తీన్‌మార్ డప్పులు, కార్మిక నినాదాలతో ప్రదర్శన ప్రారంభమై అంబేద్కర్ సెంటర్ మీదుగా పౌరసరఫరాల గోదాము వరకు సాగింది. అక్కడి నుంచి తిరిగి ఇదే మార్గంలో గాంధీబొమ్మ సెంటర్ మీదుగా లక్ష్మీటాకీస్ సెంటర్ వరకు, అక్కడి నుంచి ఏఐటీయూసీ కార్యాలయం వరకు ప్రదర్శన కొనసాగించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎం.త్యాగరాజు, రైతుసంఘం నాయకులు వేగి వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకుడు శ్రీనివాసరావు, మండల నాయకులు పితాని నాగేశ్వరరావు, దానయ్య తదితరులు పాల్గొన్నారు. సీఐటీయూ, ఏఐసీటీయూ, హెచ్ఎంసి సంఘాల ఆధ్వర్యంలో వేరువేరుగా ప్రదర్శనలు జరిగాయి.

జిల్లాలో ఘనంగా మేడే

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లా వ్యాప్తంగా 139వ మేడే వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. నగరంలోని అన్ని కార్మిక కేంద్రాలు, డివిజన్లలో అరుణ పతాకాలు ఆవిష్కరించి ప్రపంచ కార్మిక పర్వదిన సంబరాలు చేసుకున్నారు. ఉదయం 5 గంటల నుంచే నగరంలోని వివిధ శానిటరీ డివిజన్లలో అరుణ పతాకాలను సీపీఐ నగర కార్యదర్శి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి ఆవిష్కరించారు. ఏటీ అగ్రహారం డివిజన్లో నాగమ్మ, బసవమ్మ, సీతమ్మ కాలనీలో ప్రసాద్, సత్యవతి, అన్నమ్మ, శ్రీను, విజయ్, అశోక్ నగర్లో శాంసన్, సీతయ్య, కొరిటెపాడులో శివ య్య, బుజ్జి, జేసుదాసు, మోహన్, స్వర్ణభారతి నగర్ లో బాలు నాయక్, డేవిడ్, ఏసు, స్తంభాలగరువులో సుబ్బారావు, అలివేలు, గుజ్జనగుండ్లలో శ్రీను, ఏసు, మనెమ్మ, నెహ్రూనగర్లో దీవెన్ కుమార్, రమేష్,

రవిశంకర్, వసంతరాయపురంలో కోటి వీరాంజనేయులు, బందెల రవి, నారాయణ, లేవీ, నవీన్, శ్రీనివాసరావుతోటలో కోటేశ్వరరావు, తిరు మల, బాలకృష్ణ, మణిపురం వద్ద బుజ్జి, ఏసురత్నం, గోరంట్లలో దానియేలు, వెంకటేశ్వర్లు, అరండల్‌పేటలో వీరయ్య, బ్రాడీపేట డివిజన్లో బాలయ్య, రాజా, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే వెహికల్స్ షెడ్ వద్ద పతాకాన్ని యూనియన్ నాయకులు విజయ్ కుమార్ ఆవిష్కరించారు. వాటర్ హ్యాకర్స్ నాయకులు సురేష్, నారాయణలు ఏఐటీయూసీ పతాకాలను ఆవిష్కరించారు. అదే విధంగా వీధి విక్రయదారుల సంఘం పతాకాన్ని కోట మాల్యాద్రి ఆవిష్కరించగా ధూపాటి రత్నం, లలితమ్మ, బాబు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. అడవితక్కెళ్లపాడులో 41వ డివిజన్ సీపీఐ కార్యదర్శి చేపర్తి నాగేశ్వరరావు పతాకాన్ని ఆవిష్కరించగా కృష్ణా, మౌలాలి, సైదారావు, పకీరయ్య పాల్గొన్నారు. శారదాకాలనీలో పతాకాన్ని 48వ డివిజన్ కార్యదర్శి విరిగినేని వెంకటేశ్వరరావు ఆవిష్కరించగా 50వ డివిజన్ కార్యదర్శి రవి, దానియేలు, బుజ్జి, వీరయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు. 17వ డివిజన్ చాకలిగుంటలో కోట మాల్యాద్రి పతాకాన్ని ఆవిష్కరించగా విజయకుమార్, చిన్న పోతుల వెంకటేశ్వర్లు, కిషోర్, కోటి, శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకిటి అరుణ్ కుమార్, మేడా హనుమంత రావు, మంగా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తెనాలి : తెనాలి నియోజకవర్గ పరిధిలో పలు కార్మిక, కర్షక సంఘాల వారు మేడే దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా

జరుపుకున్నారు. సి.పి.ఐ. ఏఐటియుసి సంయుక్త ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. తెనాలి సిపిఐ కార్యాలయ ప్రాంతాలలో పార్టీ జెండాను సీనియర్ కమ్యూనిస్టు నాయకులు బొల్లిముంత కృష్ణ, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు గురుబ్రహ్మం ఆవిష్కరించారు. సిపిఐ కార్యదర్శి, యువజన నాయకులు పాశం వెంకటేష్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు, కొల్లిపర కార్యదర్శి తుంగ బాలస్వామి, రఘు, సత్యంశివం, వెంకటేష్, ఎఐఎస్ఎఫ్ నాయకులు పండు, శేఖర్, జగదీష్, రవి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల ఆధ్వర్యంలో మేడే వేడుకలు..

తెనాలి చెంచుపేట విద్యుత్ కార్యాలయం వద్ద ఏఐటియుసి అనుబంధ సంస్థ ఎ.పి. ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో

మేడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఐటియుసి పతాకాన్ని రాష్ట్ర నాయకులు యస్.గురుబ్రహ్మం ఆవిష్కరించి మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు మేడే స్ఫూర్తితో పోరాట వారసత్వాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ స్టాఫ్, వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

తెనాలి డిపో నందు ఏపి పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ డిపో కమిటి ఆధ్వర్యంలో మేడే దినోత్సవం ఘనంగా నిర్వహించుకు

న్నారు. తెనాలి డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బి.సాంబశివరావు జెండాను ఎగరవేసి అందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ జిల్లా కార్యదర్శి ఈపూరి విజయ్‌కుమార్, కార్యదర్శి ఎన్. సుధాకర్, ప్రెసిడెంట్ ఐ.రాజేష్‌కన్నా, సీనియర్ నాయకులు ఆళ్ళ వెంకట కృష్ణారెడ్డి, విశ్రాంత ఉద్యోగ సంఘ నాయకులు జి.రవీంద్ర, కె.వి.సుబ్బయ్య, ఎన్.ఎస్. శంకరరావు, ట్రాఫిక్ విభాగం, డ్రైవర్లు, కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

పెదకాకాని: మండల కేంద్రమైన పెదకాకానిలో సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పెదకాకాని,

వెనిగండ్ల, నంబూరు గ్రామాలలో, ఆటోనగర్ కాంప్లెక్స్ సెంటర్, 100 అడుగుల రోడ్డులో గల ఆటో స్టాండ్ ల నందు సీపీఐ, ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణలు జరిపారు. ఈ కార్యక్రమానికి పెదకాకాని సీపీఐ గ్రామ కార్యదర్శి పాటిబండ్ల దేవేంద్రుడు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా గుంటూరు జిల్లా ఏఐటీయూసీ నాయకులు పుప్పాల సత్యనారాయణ, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి, బుల్ల బాబూరావు, రామిశెట్టి శ్రీనివాసరావు, షేక్ బాజీ, దాన బోయిన సాంబశివరావు, బొట్టు శ్రీనివాసరావు, సకిల్, ఒగ్గు కోటేశ్వరరావు, గోపి, సుబ్బారావు, దర్శి లింగారావు, ఈశ్వరరావు, ఎన్ సత్యనారాయణ, కె వెంకటేశ్వరరావు, బుడే సాగర్, దుర్గారావు, గోపిరెడ్డి, వెంకటప్ప రెడ్డి, బాసీదు తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరు : ప్రపంచ కార్మిక దినోత్సవం మే డేను పురస్కరించుకొని పొన్నూరు పట్టణంలో జీబీసీ రోడ్డులో డాక్టర్ రాజారావు ఆధ్వర్యంలో మేడే ఉత్స

వాలు నిర్వహించారు. మే డే జండా ఆవిష్కరించిన అనంతరం డాక్టర్ రాజారావు మాట్లాడుతూ ప్రస్తుతం కార్మికుల అణచివేతే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయని, రానున్న కాలంలో కార్మేద్ర పాలన రాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో గాయకులు మేడే పాటలు పాడి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, కెవిఎస్‌పిఎస్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, జాకబ్ మాస్టారు, మాచవరం మాజీ ఎంపీటీసీ పాల్గొన్నారు.

ప్రత్తిపాడు : స్థానిక సీపీఐ కార్యాలయంలో..సివిల్ సప్లై ఆఫీస్ హెచ్‌పీ పెట్రోల్ బంకులు వద్ద మేడే వేడుకలు గురువారం

ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్తిపాడు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రామిశెట్టి ఆదేశ్వరరావు కార్మికులందరూ ఐక్యతగా ఉండాలని, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎస్. అంజిబాబు, మండల కార్యదర్శి ఎం. అంకమ్మరావు, ఏఐటీయూసీ కార్యదర్శి మేడా తాతారావు, పార్టీ నాయకులు కుంచాల అంకమ్మరావు, బాబు, వెంకట్రావు, సివిల్ సప్లై ముఠామేస్త్రి బాబురావు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

పొన్నూరు : ప్రపంచ కార్మిక దినోత్సవం మే డేను పురస్కరించుకొని పొన్నూరు పట్టణంలో ఏఐటీయూసీ అను

బంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ వద్దకు ఆటో కార్మికులు భవన నిర్మాణ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఏఐటీయూసీ ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ పథకాలు ఆవిష్కరించిన అనంతరం అమెరికన్ హాస్పిటల్ వరకు ప్రదర్శన వెళ్ళింది. మొదట ఏఐటీ యూసీ కార్యాలయం వద్ద పాతాకావిష్కరణ చేసి ఏఐటియుసి పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆరేటి రామారావు మాట్లాడారు. ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాలైన ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్, వర్కర్స్ యూనియన్, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్, బోర్ అండ్ ప్లంబింగ్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ తదితర సంఘాల జెండాలు ఆవిష్కరించారు. బోర్ అండ్ ప్లంబింగ్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ పథకాన్ని పౌర హక్కుల సంఘం నాయకులు ప్రజా వైద్యశాల డాక్టర్ టీ రాజారావు ఆటో యూనియన్ పథకాన్ని మీనిగుల సత్యనారాయణ, కార్యదర్శి రత్నబాబులు ఆవిష్కరించారు. పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ పథకాన్ని పొన్నూరు పట్టణాభివృద్ధి సంస్థ కార్యదర్శి యాసిన్ బాబా ఆవిష్కరించారు. వివిధ సెంటర్లో జెండాలను పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గుమ్మడి రోశయ్య, సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గుంటూరు ఏడు కొండలు, ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు కాసిం, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి గోవిందరాజులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైల్వే స్టేషన్ వద్ద పతాకావిష్కరణ జరిపి అక్కడి నుండి ర్యాలీ ఆటోలతో అంబేద్కర్ సెంటర్ వరకు జరిగింది. ఆటో యూనియన్ నాయకులు రాఘవయ్య, రాంబాబు, దేవా, నాగేశ్వ రరావు, నందకుమార్, వెంకట్రావు, ప్రవీణ్ కుమార్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బేగ్ నాయకత్వం వహించారు.

మంగళగిరిలో: ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను పురస్కరించుకొని మంగళగిరి పట్టణ రూరల్ ప్రాంతాలలో ఏఐటీయూసీ, సీపీఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా

నిర్వహించారు. మంగళగిరి పట్టణంలో ఏఐటీ యూసీ జిల్లా సహాయ కార్యదర్శి, పట్టణ సిపిఐ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ ఆధ్వర్యంలో 17 శాఖలలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎయిమ్స్ ఆటో, అంబులెన్స్ స్టాండ్లు, ఆర్టీసీ బస్టాండ్, సీపీఐ కార్యాలయం వద్ద సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య జండాలను ఆవిష్కరించారు. ఆటో స్టాండ్ అంబులెన్స్ బోర్డులకు జి.శివ, విజయ్ కుమార్ పూలమాలలు వేశారు. కొత్తపేట, పాత మంగళగిరి, వద్ద జెండాను ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. బస్టాండ్ ఆర్చి వద్ద, చిన్నకాకాని పంచాయతీ, ఎన్నారై ఆటో స్టాండ్ వద్ద జెండాను ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ ఆవిష్కరించారు. బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ ఆటో వర్కర్స్ యూనియన్, నిడమర్రు స్టాండ్ వద్ద జెండాను మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద జెండాను ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండికోట దుర్గారావు ఆవిష్కరించారు. నంబూరు, కంతేరు ఆటో స్టాండ్ వద్ద జెండాను ఆటో కార్మిక నాయకులు ఆవిష్కరించారు. కొప్పురావు కాలనీ ఏడవలైను వద్ద జెండాను మున్సిపల్ యూనియన్ నాయకులు రాయుడు ఆవిష్కరించారు. కొప్పురావు కాలనీ మూడో లైన్ వద్ద జెండాను మహిళా సమైక్య నాయకురాలు భూలక్ష్మి ఆవిష్కరించారు. ఇందిరా నగర్ వద్ద జెండాను కోలా వీరాంజనేయులు, నాలుగో వార్డు శాఖలో పార్టీ కార్యాలయం వద్ద మాజీ కౌన్సిలర్ ఉయ్యాల సత్యనారాయణ జెండాను ఆవిష్కరించారు. కోడూరి సాంబయ్య చౌకు వద్ద ముందుగా సాంబయ్య విగ్రహానికి దేవర వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెండాను సిహెచ్ భాస్కరరావు ఆవిష్కరించారు. ద్వారకా నగర వద్ద చిన్ని పిచ్చయ్య విగ్రహానికి పి.ముక్కంటి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెండాను ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ ఆవిష్కరించారు. మంగళగిరి గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద జెండాను సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య ఆవిష్కరించారు. తోట గోపయ్య చౌక్ వద్ద జెండాను తోట సుబ్బారావు, రత్నాల చెరువు వద్ద గల జెండాను గంజి పట్టాభి, అందే శివశంకర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కంచర్ల కాశయ్య, షేక్ సుభాని, తుడిమెళ్ళ వెంకటయ్య, కంచర్ల రవి, డేవిడ్, చంద్రశేఖర్, కృష్ణ, హరిబాబు, తులసి, గంజి వెంకయ్య, నరసయ్య, లక్ష్మీ మరియమ్మ, తాడిశెట్టి శ్రీను, రాజు, రంగా, దిలీప్, రాచకొండ శివ, బాపనపల్లి వెంకటేశ్వరరావు, పాలెం నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు, పెదవడ్లపూడి గ్రామాలలో: ఆత్మకూరు గ్రామంలోని సెంటర్ వద్ద మేడే అరుణ పతాకాన్ని సీపీఐ శాఖ కార్యదర్శి పంతగాని మరియదాసు ఆవిష్కరించారు. గ్రామంలోని జాలాది జాన్ బాబు ఏరియా వద్ద మే డే అరుణ పతాకాన్ని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గజవల్లి వెంకటకృష్ణ ఆవిష్కరించారు. రేవేంద్రపాడు గ్రామంలోని మూడు స్తంభాల సెంటర్ వద్ద మారీదు వెంకటేశ్వరరావు స్థూపం వద్ద, సయ్యద్ కరీముల్లా షా జెండాను ఆవిష్కరించారు. సింహాద్రి వెంకటేశ్వరరావు ఇంటి వద్ద షేక్ జాన్ సైదా జండాను ఆవిష్కరణ చేశారు. సెంటర్‌లో జవ్వాది సాంబశివరావు జెండాను ఆవిష్కరించారు. పెద్దవడ్లపూడి పార్టీ కార్యాలయం వద్ద శంకర వెంకటనారాయణ జెండాను ఆవిష్కరించారు. చైతన్య నగర్‌లో గల నాగళ్ళ రామకృష్ణ స్థూపం వద్ద సింహాద్రి వెంకటేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. కూరగల్లు గ్రామంలో మే డే సందర్భంగా జెండాను అర్తల వెంకట్రామయ్య ఆవిష్కరించారు. గ్రామంలోని ఆయా కార్యక్రమాలలో మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తుళ్లూరు: మండలంలోని వెంకటపాలెం, రాయపూడి గ్రామాల్లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి



కాబోతు ఈశ్వరరావు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు బెజవాడ యాకోబు పార్టీ పతాకాలను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తోందని, కార్మిక చట్టాలను కార్పోరేట్లకు అనుకూలంగా మార్చిందని విమర్శించారు. సంఘం కార్యదర్శి ఖమ్మంపాటి దేవుని దయ, ఏఐటీయూసీ నాయకులు షేక్ నాగుల్ మీరావలి, మహిళా నాయకులు తోకల అనురాధ, కోటేశ్వరమ్మ, బాజీ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా ఎర్రజెండా రెపరెపలు..

విశాలాంధ్ర-నరసరావుపేట: పట్టణంలో 139వ మేడే వేడుకలను సీపీఐ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయం కార్యాలయం ఎదుట ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ప్రముఖ న్యాయవాది సీజే ప్రతాప్‌లు అరుణ పథకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా న్యాయవాది ప్రతాప్ మాట్లాడుతూ కార్మికుల శ్రమ నుంచి సృష్టిస్తున్న సంపద వారికే చెందాలని, ఎనిమిది గంటల పని దినాల కోసం పోరాడి అసువులు బాసిన కార్మికులకు ఘనంగా నివాళులర్పిస్తూ కార్మిక శ్రమశక్తి విజయోత్సవాలను మే ఒకటవ తేదీన ఘనంగా నిర్వహించుకొనటం కార్మికుల హక్కు అన్నారు. అదేవిధంగా 44 కార్మిక చట్టాలకు గాను 29 చట్టాలు రద్దుచేసి మిగతా వాటిని నాలుగు లేబర్ కోడ్లు చేసి కార్మికులను యాజమాన్యాలపై బానిసలు చేస్తూ 12 గంటలు పని దినాన్ని 18 గంటలుగా మార్చి లేబర్ కోడ్‌లు తయారు చేశారని అన్నారు. తక్షణమే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాసా రాంబాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపైన మేడే సందర్భంగా కార్మిక వర్గం అంతా ఒక తాటిపైకి వచ్చి పోరాటాలు చేయాలన్నారు. నరసరావుపేట ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు, ఉప్పల పాటి రంగయ్య, వైదన వెంకట్ ఆధ్వర్యంలో మే డే సందర్భంగా సిపిఐ కార్యాలయం నుండి మోర్ సెంటర్ మీదుగా ఆర్డీవో కార్యాలయం మీదగా ర్యాలీ నిర్వహించి, ఏఐటీయుసి కార్యాలయం ఎదుట మేడే జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోఎస్ దేవి, ప్రసన్న, కుమార్, గిరి సుభాని, జానీ, సుధీర్, రవి, పవన్ కుమార్ రెడ్డి, కృష్ణారెడ్డి, మాచర్ల కోటేశ్వరావు, విద్యుత్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు ముప్పాళ్ళ కోటేశ్వరరావు జెండాను ఆవిష్కరించగా సిజే ప్రతాప్ మున్సిపల్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ కార్యదర్శి సత్యనారాయణ రాజు, ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి.టి. రావు, నాయకులు ఆసిఫ్ ప్రేమ్, అనురాధ, నాయకులు దేవిడ్ చక్రం, అంకమ్మారావు, కొండమ్మ, దీనమ్మ జోజి సాంసంగ్ వెంకయ్య జమ్మలమూడి వెంకటేశ్వర్లు చంద్రపాల్ శీను హర్ష పాల్గొన్నారు.

దాచేపల్లి : దేశంలో శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుదామని సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. గురువారం కామ్రేడ్ పత్తిపాటి రోశయ్య కాలనీలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సీపీఐ మండల శాఖ కార్యదర్శి కొమెర వెంకట్రావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన షేక్ హుస్సేన్ మాట్లాడుతూ ఎందరో మహాను భావులు చేసిన పోరాటాల ఫలితంగానే కార్మిక వర్గాల్లో ఈపాటి చైతన్యం వెల్లివిరిసినట్లు చెప్పారు. కార్మికులు తమ హక్కులను పోరాడి సాధించుకున్న రోజన్నారు. ఏఐటీయూసీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు వేముల వెంకటరెడ్డి, సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, సీపీఐ సీని యరు నాయకులు బుర్రి కృష్ణారెడ్డి, తెలనాకుల సత్యనారాయణ తదితరులు మాట్లాడుతూ కార్మిక శక్తి లేనిదే సమాజం ముందుకెళ్లదన్నారు. కార్మికులు, కర్షకులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగాలని కోరారు. కార్మిక వర్గం పక్షాన నిలబడే వారికి సంపూర్ణ మద్దతు ఇవ్వడమే సీపీఐ ప్రధాన లక్ష్యమన్నారు. తొలుత జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లంకా శాంతి, పత్తిపాటి వెంకట నాగరాజు, మురికిపూడి సర్వయ్య, యడ్ల భాస్కర్, షేక్ గాలిసా, కోళ్ళూరి నరసింహారావు, రామయ్య, తమ్మిశెట్టి శ్రీరాములు, గంగారం మీరావలీ తదితరులు పాల్గొన్నారు.

ఈపూరు: కార్మికరాజ్యం వచ్చినప్పుడే కార్మికులకు పూర్తి హక్కులను రక్షించుకోలగుతామని సీపీఐ మండల కార్యదర్శి సీనియర్ నాయకులు ఉట్ల రామారావు, చిలకబత్తిన సత్యానందం అన్నారు. 139 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని మండల కేంద్రమైన ఈపూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం ఇప్పటికే కార్మికులకు ద్రోహం చేసే విధంగా కార్మికచట్టాలన్నీ యజమానులకు అనుకూలంగా మార్పివేసిందన్నారు. దేశంలో ఉండే ప్రభుత్వరంగ సంస్థలను సైతం అంబానీ, అధానీ, జిందాల్ వంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు శ్రామికులు సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బొల్లాపల్లి : ప్రపంచ కార్మికుల విజయోత్సవ దినోత్సవం మేడేను సీపీఐ ఆధ్వర్యంలో గురువారం బొల్లాపల్లిలో ఘనంగా నిర్వహించారు. తొలుత కార్మిక పతాకం ఎర్రజెండాను గ్రామంలో ఆవిష్కరించారు. కార్మికులు మేడే వర్ధిల్లాలి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ బొల్లాపల్లి మండల శాఖ కార్యదర్శి పిన్ని బోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వివిధ దేశాల కార్మికులు శ్రమ దోపిడికి వ్యతిరేకంగా సంఘటితమై ఉద్యమించిన ఫలితంగా పనిగంటలు తగ్గింపు సాధ్యమైందని అది కార్మికుల ఐక్యతకు పోరాటానికి నిదర్శనమని అన్నారు. అలాగే దేశంలో అనేక కార్మిక కర్షక చట్టాలు రూపకల్పన ఐక్య పోరాటాలతోనే సాధ్యమైంది అన్నారు. అయితే ఆ చట్టాల ను అమలు చేయకుండా దోపిడి వర్గాలు పాలకులు నిలుపుదల చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరూ సంఘటితమై మరో పోరాటానికి సన్నద్ధం కావాలన్నారు. షేక్ సైదా వలి, ఖాజావలి,పోలేపల్లి ఆరోగ్యం, ఎం నరసింహారావు గోపనకొండ రాజు, గాలయ్య, బెల్లంకొండ రాజు, సత్తి నాగరాజు పాల్గొన్నారు.

సత్తెనపల్లి: పట్టణంలో గురువారం మేడేను ఏఐటీయూసీ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సత్తెనపల్లి -అమరావతి బస్ స్టాప్ వద్ద ఉన్న ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పతాకాన్ని విశ్రాంత లెక్చరర్ ఆర్.శేషయ్య, ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు శివారెడ్డి, పిడబ్ల్యుడి వర్క్ షాప్, కెనాల్స్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద సీనియర్ నాయకులు ఎన్.జె. సి విశ్రాంతి ఉద్యోగి ఎస్.కె సుభాని ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించారు. ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, సత్తెనపల్లి నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు, న్యాయవాది నరిశేటి వేణుగోపాల్, ఎస్.టి.యు. కార్యనిర్వహణ అధ్యక్షులు, సిపిఐ సత్తెనపల్లి నియోజకవర్గ సహాయ కార్యదర్శి వల్లెం లక్ష్మీ చెన్నకేశవరావు, ఏపీ ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

చిలకలూరిపేట: మేడే స్పూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు కోరారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా పలు గురువారం జరిగిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. సీపీఐ కార్యాలయంపై సీపీఐ పతకాన్ని, పార్టీ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ పతకాన్ని ఆవిష్కరించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, గాంధీ పార్కు ఎదుట భవన నిర్మాణ కార్మికసంఘం కార్యా లయంతో పాటు పలు ప్రాంతాలతో మేడే పతకావిష్కరణ కార్యక్రమాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 గంటల పని కావాలని, బానిసత్వం నుండి విముక్తి కావాలని, పెట్టుబడిదారీ ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడి హక్కులు సాధించుకున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దోపిడీకి , దౌర్జన్యాలకు దుర్మార్గాలకు, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా మతోన్మాదానికి వ్యతిరేకంగా సమాజ మార్పు కోసం ప్రతి ఒక్క కార్మికుడు ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కులు, చట్టాలు నేటి పాలకులు తుంగలో తొక్కుతూ పెట్టుబడిదా రులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తూ కార్మికుల పొట్ట కొడు తున్నారని ఆరోపించారు. కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇస్తూ పేద మధ్య తరగతి వర్గాల పై మోయలేని భారం బీజేపీ ప్రభుత్వం వేసిందని తెలిపారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, ముసబోయిన వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి మల్లికార్జున్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసా సాంబయ్య, చిలకలూరిపేట అధ్యక్షుడు తుబాటి సుభాని, ఉపాధ్యక్షుడు తాడిబోయిన సాంబయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోమరగిరి చెంచయ్య, అక్కులయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

గురజాల: పట్టణంలోని మందపాటి నాగిరెడ్డి భవనంలోని సీపీఐ కార్యాలయంలో మేడే వేడుకలను పార్టీ నాయకులు, వివిధ ప్రైవేట్ సంఘాల నేతలు ఘనంగా నిర్వహించారు. సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ ముఖ్యఅతిథిగా హాజరైన ఈ వేడుకల్లో సీనియర్ ఏఐటియుసి నాయకుడు జక్కా శ్రీనివాసరావు, శ్రీ ఆంజనేయ స్కూల్,కాలేజ్ బస్ డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడు ఆరికట్ల ఆదిరెడ్డి కార్మిక జెండాను ఎగురవేసి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సిపిఐ నాయకుడు హుస్సేన్ మాట్లాడుతూ ఎంతో మంది కార్మికుల కష్టానికి ప్రతిఫలంగా జరుపుకునే కార్మికుల దినోత్సవాన్ని ప్రతి ఒక కార్మికుడు ఆనందంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈరోజు కార్మికులు అందరూ 8గంటలు మాత్రమే పని చేస్తున్నారు అంటే దాని వెనుక ఎంతో మంది కార్మికుల కృషి ఉందని హుస్సేన్ తెలిపారు. నేడు కార్మికులు తమ హక్కుల సాధన కోసం వివిధ సంఘాలు ఏర్పాటు చేసుకొని తమతమ హక్కుల సాధన కోసం పోరాటాలు చేస్తున్నారు అని, కార్మిక హక్కుల కోసం పోరాటం చేసే సంఘాలను కాపాడుకొని, వాటిని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఏఐటియుసి నాయకుడు నాగేంద్రం, చారి, షైక్ ఇబ్రహీం, మస్తాన్ పాల్గొన్నారు.

పెదకూరపాడు: మండల కేంద్ర మైన పెదకూరపాడు లగడపాడు సీపీఐ ఏఐటీయూసీ శాఖ ఆధ్వర్యంలో 139 మేడే వార్షికోత్సవం సందర్భంగా ఎర్రజెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొని జయప్రదం చేశారు. నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి, ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు మునుగోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికుల శ్రమ దోపిడి వ్యతిరేకంగా ప్రపంచ కార్మిక దినోత్సవం ఆవిర్భవించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాల రాస్తూ కార్మిక చట్టాలను కుదించి, కార్మికుల శ్రమ దోపిడీకి తెర తీస్తున్నదని ఆరోపించారు. కంపెనీ యాజమాన్యాలతోటి కుమ్మక్కై మళ్ళీ 12 గంటల పని దినం తీసుకువస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు కోటేశ్వరరావు, సుధాకర్, తేల ప్రసాదు, నాగులుమీర, చేనేత సంఘం నియోజవర్గ కార్యదర్శి జిల్లా పల్లి సత్యం, శేఖర్, ఏడుకొండలు, యోహాన్, నేలపాటి ఏసోబు, పేతురు, రత్నబాబు, రాజేష్, అంకమ్మయ్య, దాసు పాల్గొని ఏఐటీయూసీ జెండాను ఇండియన్ గ్యాస్ కంపెనీ హమా లీలు గోడౌన్ దగ్గర జెండా ఆవిష్కరించారు.

అమరావతి: ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదంతో ప్రపంచ కార్మికుల హక్కుల పరిరక్షణ దినంగా మేడే చరిత్రలో నిలిచి ఉంటుందని సీపీఐ కార్యవర్గ సభ్యు లు బైరాపట్నం రామకృష్ణ చెప్పారు. గురువారం అమరావతిలోనే సిపిఐ కార్యాలయంలో సీపీఐ జెండా ఆవిష్కరణ. అనంతరం అమరావతి లోని సత్తెనపల్లి క్రాస్ రోడ్డు వద్ద అమరావతి ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయ కులు నందిగం సుధాకర్, పి శ్రీనివాసులు మేడే జెండాలను ఆవిష్కరించారు .కార్యక్రమంలో నాయకులు బెజ్జ వేదాంతం ఆటో యూనియన్ నాయకులు ప్రభుదాస్ లూథియా, యు గోపి శ్రీను, కే మంత్రాలు, పి నాగేశ్వరరావు,పి నాగరాజు ,ఆర్ నూకల రావు, మత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

చిలకలూరిపేట: ప్రపంచంలోని కార్మికులకు మేడే చిరస్మరణీయమైన రోజని, నాటి పోరాటాల స్ఫూర్తితో హక్కులు సాధించుకుందామని ప్రముఖ న్యాయవాది, సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు రావిపాటి వెంకటేశ్వరరావు అన్నారు. పట్టణంలోని ఎన్ఆర్‌టీ సెంటర్‌లోని ఏఐటియుసి అనుబంధ టిడ్కో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మేడే జెండాను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పేలూరి రామారావు, నాగబైరు సుబ్బాయమ్మ, భగత్ సింగ్, శివకుమార్,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మేడే సంబరాలు

తాడేపల్లి : ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా గురువారం తాడేపల్లిలోని పలు ప్రాంతాలలో ఏఐటీయూసీ, సీపీఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా తాడేపల్లి సీపీఐ కార్యాలయం ఎదుట(నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో) సీపీఐ తాడేపల్లి ప్రాంత సహయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య జెండా ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయంపైన తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి ముసునూరు సుహాస్ ఆవిష్కరించారు. గేటు సెంటర్‌లో సీనియర్ నాయకులు గుంటక సాంబిరెడ్డి ఆవిష్కరించారు. నెహ్రూ బొమ్మ సెంటర్‌లో సీనియర్ నాయకులు మానికొండ డాంగే జెండా ఆవిష్కరించారు. ప్రకాష్ నగర్‌లో కంచర్ల కాశయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు తుడిమెల్ల వెంకటయ్య, మానికొండ డాంగే, గుంటక సాంబిరెడ్డి, జి.శివ, దొంత కోటేశ్వరరావు, కాశీమ్, బాషా, ప్రసాద్, రాజు, ఎన్.లక్ష్మణ్, లక్ష్మీ తిరుపతమ్మ, క్రాంతి, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

నులకపేటలో: మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి నులకపేటలో మంగళగిరి ఏరియ ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా నులకపేట యూనియన్ కార్యాలయం వద్ద నుంచి పెద్దఎత్తున ఆటోలకు జెండాలు కట్టి ర్యాలీ నిర్వహించారు. కృష్ణవేణి క్లాత్ మార్కెట్ వద్ద యూనియన్ కోశాధికారి జి.శ్రీను జెండా ఆవిష్కరించారు. పాపయ్య కొట్టు సెంటర్‌లో యూనియన్ కార్యదర్శి షేక్ సైదులు, యూనియన్ కార్యాలయం వద్ద గౌరవాధ్యక్షులు బి.కొండారెడ్డి జెండా ఆవిష్కరించారు. యూనియన్ అధ్యక్షులు శ్రీను అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ కాశీం, జాన్ సైదా, వినయ్, ఏడుకొండలు, కె.బాబీ, షేక్ బాజీ, అజయ్ బాబు, నస్రీద్దున్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం1000 మందికి మజ్జిగ పంపిణీ చేశారు.

తాడికొండలో: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పచ్చల సాంబశివరావు అన్నారు. తాడికొండ పొన్నెకల్లులో గురువారం మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. పొన్నెకల్లులోని పార్టీ కార్యాలయం, పంచాయతీ కార్యాలయం, సత్రం సెంటర్, ఉర్దూ స్కూల్, అడ్డ రోడ్డు, తాడికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్, సీపీఎం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం, అంబేద్కర్ విగ్రహ సెంటర్ వద్ద మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. పలుచోట్ల సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ల శివశంకర్ రావు, రేపూడి శ్రీనివాసరావు, నూతక్కి రాము, దానినేని పద్మా రావు, తాడిపోయిన రవి,

సీపీఎం నాయకులు ఎడ్లపల్లి గాంధీ రామ్మోహన్రావు, చింతల భాస్కరరావు, కె.పూర్ణయ్య, నూతక్కి వీరయ్య, కార్మికులు పాల్గొన్నారు.

గుంటూరు హిందూ కళాశాల వద్ద: మేడే సందర్భంగా గుంటూరు జిల్లాలోని అన్ని బ్యాంకుల ఉద్యోగులు కలసి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హిందూ కాలేజీ వద్ద మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉద్యోగి నరసింహారావు పతావిష్కరణ గావించారు. ఈ కార్యక్రమానికి మురళీ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో కార్యదర్శి భాషా మేడే ప్రాముఖ్యత, ఆ పోరాటాలలో అశువులు బాసిన ఎందరో త్యాగధనుల గురించి వివరించారు. యూనియన్ సలహాదారు కిషోర్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను మార్పు చేసే విధానాన్ని మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురళీ, పృథ్వీ, వేణు, పావని, అఖిల, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువులో: ది గుంటూరు నగర కార్పెంటర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 139వ మేడే దినోత్సవంను గురువారం ఘనంగా నిర్వహించారు. నల్లచెరువులోని యూనియన్ కార్యాలయం వద్ద మేడే పతాకాన్ని యూనియన్ గౌరవాధ్యక్షులు కాయల రామారావు ఆవిష్కరించారు. యంత్రాలు పెరిగిపోవడంతో కార్పెంటర్లకు పనులు లేక బిల్డింగ్‌ల వద్ద సెక్యూరిటీ గార్డులుగా ఉంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యూనియన్ అధ్యక్షులు ఫకీరయ్య, కార్యదర్శి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి కోకోకోలా కంపెనీలో: ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా గురువారం హిందుస్థాన్ కోకోకోలా ఆత్మకూరు ప్లాంట్‌లో టీఎన్‌టీయూసీ అధ్యక్షులు నాగళ్ళ శ్రీధర్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ శ్రామిక ఉద్యమ చరిత్రలో మేడేకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

శలపాడులో: 139వ మేడే వేడుకల సందర్భంగా శలపాడులో అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. సీపీఐ గ్రామ కార్యదర్శి ఉయ్యూరు సీతారామయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు పున్నారావు, ఉయ్యూరు సాంబశివరావు, జమ్ముగాని వెంకటస్వామి, సింహాద్రి, తాండవ కృష్ణ, వాక వీరయ్య, ఏమినేని శివయ్య, తిక్క కోటేశ్వరరావు, ఎం.లక్ష్మీనారాయణ, ఉయ్యూరు శ్రీరాములు, మేకా రాంబాబు, ఉయ్యూరు ముసలయ్య, అవుకు వెంకటేశ్వర్లు, సింహాద్రి పున్నారావు, వై.వెంకటేశ్వరరావు, వై.మోహనరావు, ఉయ్యూరు శ్రీకృష్ణ, వాక రామకోటేశ్వరరావు, మోసే తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాల: మండల పరిధిలోని గ్రామాల్లో రైలుపేటలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గురువారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. దుగ్గిరాల, తుమ్మపూడి,చిలువూరు, మంచికలపూడి గ్రామాల్లో సిపిఐ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు నాయకులు షేక్ కరీముల్లా,యార్లగడ్డ శివయ్య, కాటూరి వెంకటేశ్వరరావు సుబ్బారావు, రమేష్ బాబు , తిరుపతయ్య ,కార్మికులు పాల్గొన్నారు.

కారంపూడి : పట్టణంలో సీపీఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఆదినారాయణ స్తూపం వద్ద మాచెర్ల ఏరియా కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆదినారాయణ కాలనీ నందు పట్టణ సిపిఐ కార్యదర్శి సురె హనుమంతరావు, బస్టాండ్ నందు మండల సిపిఐ కార్యదర్శి షేక్ సైదా అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ఎండగట్టారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ నివేశన స్థలాలు ఇవ్వాలని కోరారు. ఇంటి నిర్మాణానికి రూ 5 లక్షలు అందచేయాలన్నారు. పంటలకు గిట్టుబాటు కల్పించడంలో విఫలమౌతున్నాయని అన్నారు. తొలుత ఆదినారాయణ కాలనీ నుండి బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి మేకపోతు చిన్నకోటిరెడ్డి, సిపిఐ నాయకులు గాలం శ్రీను, సుభాని, చెన్నయ్య, మహిళా సమైక్య నాయకురాలు ఏకే నాగమణి, ఏఐటియూసి నాయకులు నూనె వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ నాయ కులు జింకల కోటేశ్వరరావు, లింగేశ్వరరావు, నూర్ హర్షద్, వెంకట రమణ , మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు .

రెంటచింతల: కార్మికుడు తన చెమట చుక్కలను, రక్తం మాంసాలను కరిగించి పనిచేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతోందని, వారి శ్రమకు గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగ కార్మిక దినోత్సవం 'మే డే' కార్మికుల ఐక్యత, పోరాటాలకు నిదర్శనంగా నిలుస్తోందని సీపీఐ పార్టీ మండల కార్యదర్శి కేతావత్ రంగనాయకులు అన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం 'మే డే' ను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు, కార్మికులు జెండాలను ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు. రెంటచింతలలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల కార్యదర్శి కేతావత్ రంగనాయకులు జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సగానికి సగం తొలగిస్తూ 8 పని దినాన్ని 12 గంటలుగా అమలుపరిచే కార్మిక వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటోందని విమర్శించారు. అలాగే కూటమి ప్రభుత్వం 60 సంవత్సరాలు నిండిన వారి కుటుంబ పోషణకు ఎటువంటి ఆధారం చూపకుండా, కనీసం 6 నెలల సమయం అయినా ఇవ్వకుండా వట్టి చేతులతో ఉపాధి కార్మికులను తొలగిస్తూ నిర్ణయం చేయటం దురదృష్టకరమన్నారు. మనం ఎంత అభివృద్ధి చెందినా దేశాభివృద్ధిలో భాగస్వాములైన కార్మికుల పట్ల ఎప్పుడూ చిన్నచూపు తగదన్నారు. కార్మికులను గౌరవిస్తూ వారి శ్రమకు గుర్తింపు నిస్తూ బాసటగా నిలుస్తూ కార్మిక హక్కుల సాధన కోసం సీపీఐ పార్టీ నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేస్తోందన్నారు. శ్రీ చైతన్య నాపరాయి లోడింగ్ అన్ లోడింగ్ క్వారీ వర్కర్ స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో అధ్యక్షుడు మామిడి పెద్ద సామ్యేల్ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ కార్మిక శక్తి లేనిదే సమాజం ముందుకెళ్లదన్నారు. స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ లో జరిగిన కార్యక్రమంలో ఏపీసీపీడీసీఎల్ సిబ్బంది జెండా ఆవిష్కరించారు. కాగా మండలంలోని సత్రశాల విద్యుత్ టెయిల్ పాండ్ ప్రాజెక్టులో, పరాశక్తి సిమెంట్ కర్మాగారంలో కార్మికులు ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు.

పిడుగురాళ్ల : పట్టణ పరిధిలోని ఆదర్శనగర్ లో సిపిఐ ఆధ్వర్యంలో మే డే సందర్భంగా పార్టీ జెండావిష్కరణ జరిగింది. కార్యక్రమంలో సి పి ఐ నాయకులు అక్కినపల్లి బాలయ్య జెండావిష్కరణ చేసిన అనంతరం మేడే పండుగ ప్రాధాన్యతను వివరించారు. కార్మిక, కర్షక, శ్రమ జీవుల బలిదానాలు స్మరణగా తెలిపారు. మేడే సందర్భంగా సి.పి.ఐ పార్టీ సభ్యత్వాలను పార్టీ కార్యకర్తలకు అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు షేక్ కరీముల్లా, షేక్ ఆషా, కొమ్ము కరుణమ్మ, వీరయ్య, షేక్ సాహెరా, వెంకటరమణ, రవి, వెంకటేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **MOHAMMED WASI AHMED** (Old Name), S/o. **Mohammed Basheer Ahmed**, Resident of Door No.66-55, Ganji Bazar, Guntur, Guntur District - 522003, Andhra Pradesh. I have changed my name as **SHAIK MOHAMMED WASI AHMED** (New Name) S/o. **Mohammed Basheer Ahmed**. Hereafter my name is known as **SHAIK MOHAMMED WASI AHMED** (New Name) S/o. **Mohammed Basheer Ahmed**.

CHANGE OF DOB

I, **THOTA LAKSHMI NARAYANA** am the father of **No.2621454I**, Rank: **Sep**, **Thota Ashok**, R/o. H.No.1-103, Ganapavaram Village, Rajupalem Mandal, Guntur District, AP - 522412. In my son's service records my date of birth was erroneously mentioned as **19-01-1972**. But my **correct date of birth is 01-01-1971** (as per my Aadhar Card) vide affidavit dated 01-05-2025 before the Notary.

CHANGE OF NAME OF DAUGHTER

I, **No: 2618281N**, Rank: **Lnk**, Name: **Palakolanu Siva Reddy** legally have a Daughter of **Saanvika Reddy Palakolanu** resident of Kondapata - Vill, Thellapadu - PO, Kalasapadu - Taluk, YSR District Kadapa -Dist, Andhra Pradesh - 516 217 have changed my Daughter's name from **Saanvika Reddy Palakolanu** (Existing name of Daughter as per official record) to **Palakolanu Saanvika** (Proposed/ adopted new name of Daughter) vide affidavit dated 01-05-2025.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు **కశింకోట సురేఖ, W/o. రఘువర్మ, R/o** అశోక్‌నగర్, తాడితోట, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా అను వారి నుండి తగు సమాచారం పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా,
నా క్లయింటు రంగారెడ్డి జిల్లా, షామీర్ పేట్ మండలం, తూముకుంట గ్రామ సర్వే నం.334 నందు 200.0 చదరపు గజముల ప్లాట్ నం. 208 గల ఖాళీ స్థలం యొక్క తన తండ్రి (లేటు) ఈర్ల ప్రసాద్‌రావు పేరిట గల విక్రయ దస్తావేజు మేడ్చల్–మల్కాజగిరి జిల్లా సబ్–రిజిస్ట్రార్ నం.**3964/1995** తేది. **31-03-1995**ను ది. **10-04-2025**న ద్విచక్ర వాహనంపై తన స్వగ్రామమైన పల్నాడు జిల్లా, నూజండ్ల మండలం, గాంధీనగర్ గ్రామం నుండి నూజండ్ల గ్రామమునకు వెళ్ళు క్రమములో సదరు దస్తావేజు ఉన్న బ్యాగు మార్గమధ్యములో పోగొట్టుకోవడమైనది. నా క్లయింటు సదరు బ్యాగు మరియు అందులోని దస్తావేజును ఎంత వెతికినను దొరికియుండలేదు. కావున ఈ పబ్లిక్ నోటీసు ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా సదరు పై చెప్పబడిన విక్రయ దస్తావేజు నం.**3964/1995** తేది. **31-03-1995** ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు సంప్రదించి ఇవ్వవలసిందిగా కోరడమైనది.

సయ్యద్ మహమ్మద్ ఖాసీమ్
అడ్వొకేట్, కొత్తపేట, వినుకొండ-522647
సెల్:9030214799

CHANGE OF DOB

I, **THOTA ANJAMMA** am the mother of **No.2621454I**, Rank: **Sep, Thota Ashok**, R/o. H.No.1-103, Ganapavaram Village, Rajupalem Mandal, Guntur District, AP - 522412. In my son's service records my date of birth was erroneously mentioned as **15-05-1982**. But my **correct date of birth is 01-01-1976** (as per my Aadhar Card) vide affidavit dated 01-05-2025 before the Notary.

CHANGE OF DOB OF DAUGHTER

I, **No: 2618281N**, Rank: **Lnk**, Name: **Palakolanu Siva Reddy** is legally have a Daughter of **Palakolanu Saanvika** resident of Kondapata Vill, Thellapadu PO, Kalasapadu Taluk, YSR District Kadapa -Dist, Andhra Pradesh 516 217 (Home Address) have changed my Daughter's date of birth from **17 Aug 2019** (Existing DOB of Daughter's as per official record) to **17 Feb 2019** (Proposed DOB of Daughter) vide affidavit dated 01-05-2025.

మహాత్మా గాంధీ ఆసుపత్రిలో న్యూరాలజీ వైద్య సేవలు

విశాలాంధ్ర - నరసరావుపేట: పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని మహాత్మా గాంధీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో గురువారం నుండి న్యూరాలజిస్ట్ డాక్టర్ బి.సౌమ్య ఆధ్వర్యంలో న్యూరాలజీ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ న్యూరాలజీ వైద్య రంగంలో నిపుణురాలైన డాక్టర్ సౌమ్య వైద్య సేవలను పల్నాడు జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. డాక్టర్ శ్రీకాంత్ ప్రసాద్, డాక్టర్ అశ్విని, డాక్టర్ వై నవీన్, డాక్టర్ ప్రవీణ్, విజయ రాజు పాల్గొన్నారు.

సీహెచ్ఓలను రెగ్యులర్ చేయాలి

విశాలాంధ్ర-నరసరావుపేట : ఆయుష్మాన్ భారత్ నిబంధన ప్రకారం 6 సంవత్స రాలు పూర్తి చేసుకున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ (సీహెచ్ఓ)లను రెగ్యులర్ చేయాలని ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవల్ హెల్త్ ప్రొవిడర్ /కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అసోసియేషన్ (ఏపీ ఎంసీఏ)గుంటూరు జిల్లా జనరల్ సెక్రటరీ పల్లపాటి లింగరాజు, ఉపాధ్యక్షులు జి.వనత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏపీ ఎంసీఏ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె నాలుగో రోజు పల్నాడు జిల్లా నరసరావుపేట గాంధీ పార్క్ సెంటర్ వద్ద గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లపాటి లింగరాజు, వనజలు మాట్లాడుతూ ఎన్హెచ్ఎం ఉద్యోగులతో సమానంగా సీహెచ్ఓలకు కూడా 23 శాతం వేతన సవరణ జరగాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పని ఆధారిత ప్రోత్సాహకాలను కూడా క్రమబద్ధీకరించాలని, ఈపీఎఫ్ఓను పునరుద్ధించాలన్నారు. క్లినిక్ అద్దె బకాయలను వెంటనే చెల్లించాలని, నిర్దిష్టమైన జాబ్ చార్ట్ అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్ఎస్ నుండి సీహెచ్ఓలకు మినహాయింపు ఇవ్వాలని, మా న్యాయమైన డిమాండ్లను పరిష్కారం అయ్యేంత వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తూనే ఉంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనుపమ, సాగర్, సంధ్య, మస్తాన్ వలి, వినోద్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అమరుల ఆశయసాధనకు కృషి చేయాలి: మారుతి

విశాలాంధ్ర - వినుకొండ : మేడే సందర్భంగా ఆర్టీసీ డిపో వద్ద ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్ జెండా ఎగరవేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోరాటాల ద్వారా మనం ఎనిమిది గంటల పని విధానాన్ని అమల చేయించామని, దీని కోసం చికాగో నగరంలో కార్మికులు, పోలీసుల తంటాలకు బలైనారని పేర్కొంటూ, వారి పోరాటాలను మనం విస్మరించకుండా, వారి ఆశయ సాధనలో పనిచేయాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ కార్మికులకు ఎప్పుడు అండగా ఉంటానని, మీ సమస్యలు చెప్పుకోవడానికి ఎప్పుడైనా రండి అన్నారు. గత ప్రభుత్వం ఆర్టీసీకి గాని, కార్మికులకు గాని చేసిందేమీ లేదని, మిమ్మల్ని ప్రభుత్వంలో విలీనం చేసి ఎటువంటి ప్రయోజనాలు కల్పించలేదని, ఆర్టీసీ భూములను ఆక్రమించుకోవడానికి పెద్ద కుట్రలు జరిగాయని, గత ప్రభుత్వ పనితీరుపై విమర్శలు కురిపించారు. గుంటూరు జిల్లా డిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు మాట్లాడుతూ. తన చిన్నతనం నుండి ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఉద్యమాలను చూస్తున్నానని, అనేకసార్లు ప్రత్యక్షంగా పాల్గొన్నానని పోరాట పటిమగల నాయకులు ఎంప్లాయిస్ యూనియన్ లో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షకీలా, న్యాయవాది సైదారావు, జనసేన నాగ శీను, ఆర్టీసీ కార్మికుల నాయకులు సాంబశివరావు, ఖాజా, హరిబాబు, గుమ్మడి, సిపిఐ నాయకులు రాయబారం వందనం, సుభాని మేస్త్రి, గణపవరం శ్రీను, సిఎస్ఎస్ డెలిగేట్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే ధ్యేయం: జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : కార్మికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్ సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. వినుకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద టిఎన్టీయూసీ కార్యాలయంలో గురువారం జరిగిన మేడే వేడుకల్లో చీఫ్ విప్ జీవి పాల్గొన్నారు. కార్మికుల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను సీనియర్ లాయర్ సైదారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆర్టీసీ విధులు నిర్వహిస్తు అనారోగ్యంతో బాధపడుతున్న డ్రైవర్ వేముల హరిబాబుకు మరియు బస్టాండ్ నందు స్వీపర్గా పనిచేస్తున్న కోటి లింగయ్య కు వీరికి కార్మిక పరిషత్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ చేశారు. అలానే పులిహోర పంపిణీ ఎమ్మెల్యే జీవి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి.వి.నాయక్, పసుపులేటి రాఘవ, అధ్యక్షులు కొమ్మాలపాటి రమేష్ బాబు, సెక్రటరీ కోట్ల చిన్న పేరయ్య, జాయింట్ సెక్రెటరీ కృపావరదానం, వైస్ ప్రెసిడెంట్ వి.ఎస్.రావు, శివాని, వెంకటేశ్వర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు షకీలా దస్తగిరి, పీ.వీ. సురేష్, పత్తి పూర్ణ, అక్బర్ బాషా, చికెన్ బాబు, యూనియన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు రూ.కోటి చెల్లించాలి: వల్లంరెడ్డి



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సింహాచలంలోని సింహాద్రి అప్పన్న సన్నదిలో గోడ కూలి మరణించిన 7గురు కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయల చొప్పున పరిహారం కాంట్రాక్టర్ నుండే ఇప్పించాలని, తద్వారా భవిష్యత్తులో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించేందుకు ఈ చర్య దోహదపడుతుందని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో గురువారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కాంట్రాక్టర్లు, అధికారులు, అధికార పార్టీల నేతల లాలూచితో నాణ్యత ప్రమాణాలు తగ్గుతూ వస్తున్నాయన్నారు. భవిష్యత్తులో ఇలాంటి నాణ్యత ప్రమాణాలు లేని నిర్మాణాలు జరగటానికి ఆస్కారం లేకుండా ఉంటుందని స్పష్టంచేశారు.

ఎరుపెక్కిన పోరాటాల పురిటిగడ్డ

విశాలాంధ్ర - దాచేపల్లి : ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా పోరాటాల పురిటిగడ్డ అయిన దాచేపల్లి, నారాయణపురం జంట పట్టణాలు గురువారం ఎరుపెక్కాయి. సీపీఐ దండు కదిలిరావడంతో ఎర్ర జెండాల రెపరెపలతో వీధులన్నీ శోభాయమానంగా మురిసిపోయాయి. శ్రీనగర్, రామాపురం, దాచేపల్లి, గామాలపాడు, కేసానపల్లి, నారాయణపురం తదితర ప్రాంతాలన్నీ ఎరుపు మయమయ్యాయి. నాయకులు, కార్యకర్యలు, మహిళలు, కార్మికులు, కర్షకులు, ప్రైవేట్ స్కూల్, కాలేజీ బస్ డ్రైవర్లు ఇలా ప్రతి ఒక్కరూ బయటకు వచ్చి ఎర్రదండుగా మారి మేడే వేడుకలను నిర్వహించారు. అన్ని చోట్ల జెండాలను ఆవిష్కరించారు.

కార్మికులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : పట్టణ టిఎన్టి యుసి ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం నిర్వహించారు. మేడే సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ర్యాలీలో కాకీ చొక్కా ధరించిన ఆయన ఆటో నడిపి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ర్యాలీ అనంతరం స్థానిక షాదీఖానాలో జరిగిన సభలో ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ తెదేపాకు కార్మికుల సంక్షేవమే ప్రధాన లక్ష్యం అన్నారు. పట్టణంలో ఉన్న కార్మికులకు ఆటోనగర్లో సౌకర్యాలు కల్పిస్తామన్నారు. పట్టణ టిఎన్టియుసి అధ్యక్షులు యరగాని వెంకట్ ఆధ్వర్యంలో కార్మికుల ఐక్యత జరిగిందన్నారు. రాబోయే మేడే నాటికి తెదేపాలో చురుగ్గా పనిచేసే పేద కార్మికుడికి ఉచితంగా ఆటో ఇస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్మికులకు కాకీ చొక్కాలను పంపిణీ చేశారు. పురపాలక చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరస్వామి, పట్టణ తెదేపా అధ్యక్షులు పాండురంగ శ్రీనివాసరావు, జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కటకం అంకారావు, మండల కన్వీనర్ కామిశెట్టి రమేష్, మండల తెదేపా అధ్యక్షులు గండికోట వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ, తదితర పార్టీ నాయకులు కార్మిక సంఘ నేతలు పాల్గొన్నారు.

వినుకొండ పట్టణంలో మేడే వేడుకల దృశ్యమాలిక

ప్రధాని మోదీ రాకతో అమరావతి నిర్మాణానికి సాకారం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : తెలుగు జాతి చరిత్రలో నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మాణంలో నవశకా రంభం ప్రారంభానికి మే 2వ తేదీ దేశ ప్రధాని మోదీ పలు శంకుస్థాపనలు చేయనున్న నేపథ్యంలో సాకారం అయినట్లుగా ఊరూరా జన విజ్ఞానం రాష్ట్ర అధ్యక్షుడు కోట వెంకటేశ్వరరెడ్డి, తెలుగుకళావాహిని అధ్యక్షుడు చింతకాయల చిట్టిబాబులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం కౌతా పూర్ణానందం కళావేదిక సమీపాన బ్యానర్ ఆవిష్కరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం రానున్న మూడేళ్లలో రాష్ట్ర భవిష్యత్తును నిర్మించబోయే అమరావతి ఔటర్‌రింగ్ రోడ్డు, పలురాష్ట్ర, జాతీయ కార్యాలయాల నిర్మాణం, రైలు, రోడ్డు మార్గాలు, కృష్ణానదిపై ఐకానిక్ వంతెనలు నిర్మాణాలు వంటి వాటితో అన్ని జిల్లాలలో సమగ్ర అభివృద్ధి చెందాలని, రాష్ట్రానికి ఎక్కువ నిధులు మంజూరు చేయాలని, ప్రత్యేక హోదా ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో బోడి ఆంజనేయరాజు, మండవ శివ, ఆర్ చిట్టబ్బాయి, డేవిడ్ రాజు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తులు బహుకరణ

విశాలాంధ్ర-చల్లపల్లి : కార్మిక దినోత్సవం సందర్భంగా చల్లపల్లికి చెందిన వ్యాపార ప్రముఖులు విజయా ఆయిల్ కంపెనీ అధినేత దింటకుర్తి శ్రీరంగ నాయకులు (రంగారావు) దాతృత్వంతో పంచాయతీ కార్మికులు 55 మందికి నూతన దుస్తులను బహూకరించారు. రంగారావు కుమారుడు దింటకుర్తి రవి కుమార్, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి చేతుల మీదుగా పారిశుధ్య, వాటర్ వర్క్స్, కార్యాలయ సిబ్బం దికి పంపిణీ చేశారు. ఈవో పి.వి. మాధవేంద్రరావు, వేముల శ్రీనివాసరావు, హరితదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-కృత్తివెన్ను: ప్రతి పేద కుటుంబా నికి ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఇంతేరు, చినపాండ్రాక గ్రామా లలో గురువారం ఆయన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబా నికి ప్రభుత్వం ఆర్థికభరోసా కల్పిస్తుందని అన్నారు. మేడే సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. మం డల పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసిరావు, ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య, నీటి సంఘం అధ్యక్షులు పడవల రామకృష్ణ పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ



విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భం పురస్కరించుకొని డాక్టర్ బ్రహ్మదేశం వాకర్స్ క్లబ్,ఎక్సెల్ వాకర్స్ క్లబ్, ఆధ్వర్యాన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నగరంలో లీలా గ్రాండ్ దగ్గర జరిగింది. ఈ సంధర్భంగ క్లబ్ అధ్యక్షుడు బ్రహ్మ దేశం వసంత కుమార్ మాట్లాడుతూ ప్రపంచ ఆర్థిక పరిస్థితి, అభివృద్ధి కష్టపడే కార్మికుల మీద ఆధారపడి వుంటుందని మే నెల 1న కార్మిక దినోత్సవం జరుపుకుంటు న్నామని మేడే శుభాకాంక్షలు తెలియచేసారు. మజ్జిగ పంపిణీ క్లబ్ డిప్యూటీ గవర్నర్ గుర్రం ఏడుకొండలు, బోడే ఆంజనేయరాజు, సి హెచ్ సుబ్బయ్య, ఎక్సెల్ అధ్యక్షులు కొల్లూరి, సుజాత, వి.సర్వేశ్వర రావు పాల్గొన్నారు.

ఘనంగా కార్మికుల దినోత్సవం

విశాలాంధ్ర-కంచికచర్ల: కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని కంచికచర్ల మండల పరిధిలోని పరిటాల గ్రామంలో ఇంద్రసేన, రథసారథి ఎన్టీఆర్ జిల్లా డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆయన షేక్ కాజా వేముల సహదేవ రావు ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన మేడే వేడుకలలో ముఖ్యఅతిథిగా కంచికచర్ల ఎస్సై పాల్గొన్నారు. తొలత ఇంద్రసేన రథసారథి డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని ఎస్సై తన చేతులతో ప్రారంభించారు. అనంతరం మేడే జెండాను ఎస్సై ఆవిష్కరించారు. ముఖ్య అతిథి విచ్చేసిన ఎస్సై రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ వృత్తి అయినా దైవంతో సమానమని అయితే డ్రైవర్ వృత్తి కూడా సంఘంలో ప్రధానమైనది అన్నారు. డ్రైవర్లు మద్యం సేవించి తమ వాహనాలు నడప రాదు అని ట్రాఫిక్ రూల్స్ ను విధిగా పాటించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగితే వారి వెనకాల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు ఆ కుటుంబాలు వీధిన పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని అందుకు వాహనాలు నడిపే ముందు తగు జాగ్రత్తలతో పాటు ఎటువంటి మత్తు పదార్థాలు సేవించి డ్రైవింగ్ చేయ రాదనిఎస్సై తెలియజేశారు. మా డ్రైవర్లకు క్లీనర్స్ కు ఈ సంఘం ఎల్లవేళలా అండగాఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జాయింట్ సెక్రెటరీ దున్న సురేష్, ఉపాధ్యక్షులు వేముల రామారావు, ట్రెజరర్ ఎస్ కే జానీ సైదా, కమిటీ మెంబర్స్, డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ పెద్దఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువుతో పాటుగా క్రీడలు ముఖ్యమే : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గుడివాడ : విద్యార్థులు చదువుపై శ్రద్ధతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకుని స్టేడియం అధ్వర్యంలో నడుస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగపరచుకోవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గురువారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియం ఆవరణలో స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన సతీమణి సుఖదతో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ జీవితాన్ని ఆనందంగా గడపడంలో క్రీడలు కూడా దోహదం చేస్తాయన్నారు. నేటి కాలంలో ప్రైవేటు విద్యాసంస్థల్లో చిన్నారులు క్రీడలకు దూరం కావడం బాధాకరమన్నారు. అన్న ఎన్టీఆర్ గుడివాడలో స్థాపించిన స్టేడియం ప్రతి ఒక్కరికి ఆహ్లాదాన్ని పంచుతుందనీ, ఇదే స్టేడియంలో నేను చిన్నప్పుడు ఆటలు ఆడేవాడినన్నారు. తొలుత స్టేడియం ఆవరణలోని ఎన్‌టిఆర్ విగ్రమానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. కార్యక్రమంలో స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాదు, కమిటీ సభ్యులు డాక్టర్ పొట్లూరు వంశీకృష్ణ, పిన్నమనేని వెంకట రామయ్య, దొప్పలపూడి రవికుమార్, ప్రవీణ్ కుమార్‌జైన్, బొగ్గారపు తిరుపతయ్య, డివిస్టిట రూన్సీ, నాయకులు పంద్రాజు సాంబయ్య, వివిధ క్రీడల కోచ్‌లు, స్టేడియం మేనేజర్ ఎం.సత్యనారాయణ, సిబ్బంది, చిన్నారులు, కోచ్‌లు, స్కూల్ పి.ఇ.టిలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ పెన్షన్ 96 శాతం పంపిణీ

విశాలాంధ్ర- కూచిపూడి :మొవ్వ మండలంలో ఎన్టీఆర్ పెన్షన్ కానుక తొలిరోజైన గురువారం (ఒకటవ తారీకు) 96శాతంకు పైగా గ్రామా లలో పంపిణీ జరిగినట్లు ఎంపీడీవో జే విమా దేవి సమాచారం అందించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కానుకగా మొవ్వ మండలానికి 8,413 పెన్షన్లు కేటాయించగా తొలిరోజు 7,845 మందికి పంపిణీ చేసి చేసినట్టు తెలిపారు దీనిలో భాగంగా మొవ్వ మండలంలోని 16సచివాలయాలోపంపిణీ జరిగిన ఫెంక్షను సమాచారం ఇదే.. అవురుపూడి సచివాలయం లో395కు 366, అయ్యంకిలో 490కు 470, భట్లపెనుమర్రులో 517కు 489, చినముత్తేవిలో339కు 318,కాజ-1లో657కు 624,కాజ-2లో559కు, కోసూరులో 884కు 818, కూచిపూడిలో 578కు 540, మంత్రిపాలెంలో348కు 332, మొవ్వ-1లో460కు 422,మొవ్వ-2లో383కు 338, నిడుమోలులో 556కు 527, పెద ముత్తేవిలో 589కు 532, మందికి పంపిణీ జరిగినట్లు ఎంపీడీవో జే విమాదేవి వివారించారు.

ప్రతిభావంతులకు సన్మానం

విశాలాంధ్ర - చల్లపల్లి: చల్లపల్లి ఎన్టీఆర్ పార్కు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం ప్రతిభావంతులకు సన్మానం జరిగి ంది. ప్రతినెలా ఒకటవ తేదీన జరిగే సమిష్టి వేడుకలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివి మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన బత్తుల బ్యూలా పాలవెల్లి (575), జి.శశికళ (574)లను వాకర్స్ సభ్యులు దుశ్శాలువాలతో సత్కరించారు. పాలవెల్లికి రూ.5వేలు, శశికళకు రూ.మూడు వేలు నగదు ప్రోత్సాహక బహుమతి అందించారు. ఆదర్శ రైతు పుట్టి ఆదినారాయణను సన్మానించారు. కార్మిక దినోత్సవం సందర్భంగా పార్కులో పనిచేసే సాల నాగరాజు, కైలా శ్రీనివాసులకు ఉపాధ్యాయుడు షేక్ రఫీ ఘోరీ నూతన వస్త్రాలు బహూకరించారు. ఆయా కార్యక్రమాల్లో వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అడపా గురవయ్య, ఉప్పల సాంబశివరావు, అంబటి బసవ శంకరరావు, యన్నం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : వేసవి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని విశ్రాంత ఆర్టీవో నాదెళ్ల శివరామ కృష్ణ కోరారు. వేసవి సెలవుల నేపథ్యంలో పురిటిగడ్డ శ్రీకృష్ణ సాయి మందిరంలో విద్యార్థులకు కూచిపూడి నృత్యం, స్పోకెన్ ఇంగ్లీష్, లెక్కలు తదితర విజ్ఞాన అంశాలను నృత్యగురువు డి.మెహర్ నరసింహారావుచే శిక్షణ అందిస్తున్నారు. గురువారం శిక్షణా తరగతులను ప్రారంభించగా, పురిటిగడ్డ జడ్పీ హైస్కూల్ విద్యార్థులతో పాటు పలువురు విద్యార్థులు శిక్షణా తరగతుల్లో పాల్గొంటున్నారు. పురిటిగడ్డ జడ్పీ హైస్కూల్ ప్లస్ తెలుగు అధ్యాపకురాలు ఓలేటి ఉమాసరస్వతి మాట్లాడుతూ, గ్రామపెద్దలు నాదెళ్ల శివరామకృష్ణ ఆధ్వర్యంలో వేసవి శిక్షణా తరగతులు జరుగుతుండటం ముదావహమనీ, విద్యాభివృద్ధికి, గ్రామాభివృద్ధికీ శివరామకృష్ణ సహకారం స్ఫూర్తిదాయకమన్నారు. వెంకటేశ్వరరావు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

బిజెపి అధ్వర్యంలో మేడే వేడుకలు

విశాలాంధ్ర-గుడివాడ : ప్రపంచ కార్మిక 139వ దినోత్సవ మేడే వేడుకలను బిజెపి పట్టణాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ (ఆర్.కె) అధ్వర్యంలో గురువారం బస్‌స్టాండ్ సమీపంలో ఘనంగా జరిగాయి. మేడేను పురస్కరించుకుని కార్మికు లకు ఎర్ర కండువాలు అందజేసి మజ్జిగ పంపిణి చేశారు. కార్యక్రమంలో మచిలీపట్నం బిజెపి పార్లమెంట్ కన్వీనర్ సురే లక్ష్మి నారాయణ (గాంధీ), జిల్లా కన్వీనర్ అంగదాలు సతీష్, పట్టణ మహిళా అధ్యక్షురాలు బోనం గోపిక, రాజు, లంక రాంబాబు, గాదె చరణ్, తదితరులు, పాల్గొన్నారు.

పొంగులేటి అధ్వర్యంలో: మేడే సందర్భంగా స్థానిక డా॥ బి.ఆర్ అంబేద్కర్ భవన అధ్యక్షులు పొంగులేటి జయరాజు అధ్వర్యంలో ఏలూరురోడ్డులో సెంటర్‌లో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోకవరపు బలరాం, నాయకులు ప్రభు, సుబ్రహ్మణ్యం, రావూరి చిన్న, రవి, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సీఎం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుడివాడ : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రతి పెన్షన్ దారుడు కృతజ్ఞతలు తెలపాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గురువారం పట్టణంలో పలు వార్డులు నియోజవర్గంలో పలు ప్రాంతాలలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పంపిణి చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పెన్షన్ నగదు అందుకునేటప్పుడు లబ్ధిదారులు మోములో ఆనందం చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా సీఎం చంద్రబాబు పాలన సాగుతుందనదానికి నేడు జరుగుతున్న పెన్షన్ల పంపిణీ కార్యక్రమమే పెద్ద నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నాయకులు పంద్రాజు సాంబయ్య, పొట్లూరి కృష్ణారావు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

బొప్పన ఆంజనేయులు శత జయంతి ఉత్సవాల ముగింపు ఉత్సవాలు

విశాలాంధ్ర- కూచిపూడి : మొవ్వ శ్రీబాలా త్రిపుర సుందరి సమేత శ్రీభీమే శ్వరాలయ కళా వేదిక పై కళావిపంచి ఆధ్వర్యంలోఈనెల2 నుంచి 6వ తారీకు వరకు ప్రముఖ వ్యాపారవేత్త, సాహిత్య అభిమాని, ఖాదీ బండారి నిర్వాహకులు బొప్పన ఆంజనేయులు (హైదరాబాద్) శతజయంతి ఉత్సవాల వేడుకలను ఆయన స్వగ్రామమైన కృష్ణా తీరంలోని మొవ్వ లో ఐదు రోజులు పాటునిర్వహిస్తున్నట్లు కళావిపంచిఅధ్యక్షులు, ఆయన కుమారులలో ఒకరైన బొప్పననరసింహారావు గురువారం విలేకరులకు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రతిరోజు సభా కార్యక్రమాలు సంగీత నృత్య నాటకోత్సవాలనుగ్రామస్తుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా (పామర్రు), మండలి వద్ద ప్రసాద్ (అవనిగడ్డ) లతోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు వివరించారు అలాగే నాలుగో తారీఖున ఆంజనేయులు పుట్టినరోజు (జయంతి)వేడుకలు సందర్భంగా ఉదయం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

కృష్ణా జలాల వృధాను అరికట్టేందుకు చెక్ డ్యాంలు నిర్మించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రానున్న కాలంలో అతివృష్టి,అనావృష్టి వలన నీళ్ళకు తీవ్రమైన ఎద్దడి వచ్చే ప్రమాదం ఉందని ఇప్పటి నుండే వచ్చే ప్రతి నీటిబొట్టును ఒడిచిపట్టు కొవలసిన అవసరం ఎంతైన ఉందని దీనిపై ప్రభుత్వం దృష్టి ఎట్టి దేశప్రధాని మోదీ అమరావతి రాక సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృష్ణా నదిపై చెక్ డ్యాంలు నిర్మించే విధంగా హామీ పెందాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) జాతీయ కార్యదర్శి పేరం శివనాగేశ్వరరావు సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ సముద్రంలోకి వృధాగా ఒతున్న కృష్ణా నది జలాలను ఒడిపట్టుకోవలసి అవసరం ఉంతైన ఉందన్నారు. భవిష్యత్తులో అమరావతి వంటి రాజధానికి కుండా నీటి కష్టాలు రాకుండా ఇప్పటి నుండే చర్యలు తీసుకొవాలన్నారు. తెలిపారు.ప్రకాశం బ్యారేజి నుండి కొన్ని లక్షల క్యూసెక్కులు కృష్ణానది జలాలు వృధాగా సముద్రంలోకి పోతున్నాయని, వాటిని నిలుపు చేసే విధంగా ప్రణాళిక బద్ధంగా ప్రాజెక్టు నిర్మాణం చేయాలన్నారు. తాగునీటి అవసరాలు కూడా పెరుగుతాయి ,ఇబ్బందులు పడకుండా ఉండాలి అంటె ఇప్పటి నుండే ప్రతినీటి బొట్టును కాపాడు కోవాలి లేదంటే తాగడానికి గుక్క నీరు కూడా దొరకదు అన్నారు. విజనరీ విజనరీ అంటూ భవిష్యత్తు తరాల గురించి ముందుగా ఆలోచించే చంద్రబాబు తాగు నీటి సమస్యలపై రాబోయే తరాలా కోసం ఎందుకు ఆలోచన చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రానికి వస్తున్న ప్రధాని మోదితో చంద్రబాబు సముద్రం లోకి వెళ్తున్న నీటి వృధాని నివారించి లక్షలాదిమంది కుటు ంబాలకు, వ్యవసాయం, తాగునీరు సమస్యలపై ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలనీ కోరారు.

కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కార్మిక చట్టాలు గురించి ప్రతి ఒక్కరు అవగాహన చేసుకుని చట్ట బద్ధంగా వారి హక్కులను పొందాలని రైల్వే కోర్టు న్యాయమూర్తి అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఆర్ వి శర్మ తెలిపారు.మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా రైల్వేస్టేషన్‌లో కార్మికులు అవగాహన సదస్సు నిర్వహించారు.ముఖ్య అతిధిగా విచ్చేసిన న్యాయమూర్తి ఆర్.వి.శర్మ మాట్లాడుతూ కార్మికులు పని చేసే చోట కల్పించవలసిన సౌకర్యాలు వారి రక్షణకు తీసుకొవలసిన చర్యలను వివరించారు. శ్రమ దోఇడి చేయటంతో పాటు బలవంతంగా ఎక్కువ సమయం పని చేయించటం నేరంగా పరగణించవచ్చు అన్నారు. కార్మికులు దేశ ప్రగతిలో వారి పాత్ర ప్రాధిన భూమిక అటువంటి వారికి వారి హక్కులను సాధించుకొవాలన్నారు. సాంకేతిక,సమయస్ఫూర్తితో ని చేయటం వలన ఏ రంగంలన ఎక్కువ ఉత్పత్తిని సాధించివచ్చు తద్వారా దేశాభివృద్ధికి తోడ్పాడవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్పీఎఫ్ సీనియర్ పిపి మురళీకృష్ణ,ఏపిపి సిద్దికి ఆర్పీఎఫ్ సిఐ ఫతే ఆలీ బేగ్, ఆర్పీఎఫ్ ఎస్ఐ మకట్‌లాల్ నాయక్, ప్రభుత్వ రైల్వే పోలీస్ (జి.ఆర్.పి) సి.ఐ జేవీ రమణ,సిబ్బంది,పాల్గొన్నారు.

సామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో 2025' పోటీ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, తమ 'సాల్వ్ ఫర్ టుమారో' కార్యక్రమం నాల్గవ ఎడిషన్‌ను ఆవిష్కరించింది. ఇది సాంకేతికతను ఉపయోగించుకోవడం ద్వారా సమాజంలోని కొన్ని ముఖ్యమైన సవాళ్లను పరిష్కరించడానికి విద్యార్థులను వినూత్న పరిష్కారాలను రూపొందించడానికి ప్రేరేపించడానికి ఈ దేశవ్యాప్త పోటీ రూపొందించబడింది. సామ్‌సంగ్ 'సాల్వ్ ఫర్ టుమారో 2025' మొదటి నాలుగు విజేత జట్లకు వారి ప్రాజెక్టుల ఇంక్యుబేషన్‌కు మద్దతు ఇవ్వడానికి రూ.1 కోటి అందిస్తుంది. అలాగే సామ్‌సంగ్ ఉన్నతాధికారులు, ఐఐటీ ఢిల్లీ అధ్యాపకుల నుండి ఆచరణాత్మక నమూనా తయారీలో మద్దతు, ఇన్వెస్టర్ల సంబంధాలు, నిపుణుల మార్గదర్శకత్వం లభిస్తాయి. ఈ విధమైన గుర్తింపు అనేది పోటీలో రాణించడమే కాకుండా సమస్యలను అధిగమించే పరిష్కారాలను పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను చాటి చెబుతుంది. అంతిమంగా భారతదేశం అంతటా కమ్యూనిటీలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించే ఉన్నతస్థాయి, సుస్థిర వెంచర్‌లుగా అభివృద్ధి చెందుతుంది.

ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర - ఘంటసాల : మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో హై స్కూల్ గ్రౌండ్ ఆవరణంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను టీడీపీ నేతలు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), దాసం రామకృష్ణలు గురు వారం ప్రారంభించారు. తాడికొండ చిన్నా మాట్లాడుతూ వేసవికాలం సెల వుల్లో యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగిందని క్రీడాకారులందరూ ఈ టోర్నమెంటులో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. క్రికెట్ క్రీడాకారులు గెలుపు ఓటము లను సమానంగా స్వీకరించి రాబోయే ఆటలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్‌లు మరిన్ని నిర్వహించి ఈ ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. అనంతరం తాడికొండ చిన్నాను క్రికెట్ టోర్నమెంట్ నిర్వహాలు, యువత శాలువాతో సత్కరించారు. పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి 3.23 కోట్ల నాబార్డ్ నిధులు విడుదల : విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

విశాలాంధ్ర-నందిగామ: నందిగామ నియోజకవర్గం లోని రెండు రోడ్ల నిర్మాణాలకు నాబార్డు నిధులనుండి 3 కోట్ల 23 లక్షలు విడుదల అయ్యాయని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గురువారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గ పరిధిలోని అనాసాగరం నుండి హనుమంతుపాలెం గ్రామానికి 1 కోటీ 48 లక్షలు విడుదల కాగా వీరులపాడు మండలం జయంతి నుండి ఎర్రుపాలెం రోడ్డుకు కోటి 75 లక్షలు విడుదలైనట్లుగా ఆమె తెలియజేశారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధిని పరుగులు పెట్టించడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు. జయంతి నుండి ఎర్రుపాలెం రోడ్డు గత తెలుగు దేశ ప్రభుత్వ పాలనలో ఈ రోడ్డు పునర్నిర్మాణం కొరకు లక్షల రూపాయలు ప్రభుత్వం నుండి మంజూరు చేయించామనీ,కానీ 2019 తర్వాత వచ్చినటువంటి వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఈ నిధులు మురిగిపోయాయనీ అన్నారు మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు వారి ప్రభుత్వ హయాంలో జరిగిన గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామస్తులు ఎర్రుపాలెం రోడ్డు గురించి గ్రామ ప్రజలు అడగగా వైసిపి నాయకులు వారిపై దాడికి దిగి పోలీసుల తో బెదిరించి నటువంటి సంఘటనలు అనేకం ఉన్నాయని మరలా తిరిగి ఎన్డీయే కూటమి రాగానే 10 మాసాల కాలంలోనే ఒక కోటి 75 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేయించు కున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. అనాసాగరం నుండి వెళ్లే రోడ్డు కూడా గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో మంజూరు చేయించగా వైసిపి పాలకుల కీచక ప్రభుత్వంలో దానిని కూడా తిరిగి వెనక్కి పంపించారని తెలియజేస్తూ కూటమి ప్రభుత్వం రాగానే అనాసాగరం నుండి హనుమంతుపాలెం నకు మరల రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం జరిగిందని,కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఒకరికొకరి సహాయ సహకారాలతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పదాన్ని ముందుకు తీసుకెళ్లడంలో తోడ్పాటును ఇస్తున్న దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.గతంలో 2014-19 కాలంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో అభివృద్ధిని చేసి చూపించామని మరల నేడు కూటమి ప్రభుత్వంలో పది మాసాల కాలంలోనే నందిగామ అభివృద్ధిని అగ్రవదంలో తీసుకు వెళుతున్నామని తెలియజేశారు.

ఆదిరాల జయప్రభకు లలిత కళా గాన కిషోరం బిరుదు

విశాలాంధ్ర- విజయవాడ కల్చరల్ : స్నేహశీలి, మృదుభాషి, గాయకుడు ఆదిరాల జయప్రభకు ఆహూతుల హర్షధ్వానాల మధ్య డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సాంస్కృతిక సామాజిక సేవా సంఘం వారు మహానటి సావిత్రి కళా పీఠం తదితర కళా సంస్థల తోడ్పాటుతో లలిత కళా గాన కిశోరం బిరుదును ప్రదానం చేసింది.గురువారం సాయంత్రం హనుమంతరాయ గ్రంథాలయం కళావేదికపై ఏపిసిలో 43 ఏళ్ళు విశిష్ట సేవలు అందించి జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ గా పదవి విరమణ చేసిన సందర్భంగా ఆయనకు ఘన సన్మానం చేసి బిరుదు ప్రదానం చేశారు. ఘంటసాల సంగీత నృత్య కళాశాలలో హిందుస్థాని గాత్రం అభ్యసించి గత నాలుగు దశాబ్దాలుగా తన గాన మాధుర్యంతో శ్రోతలను అలరిస్తున్న జయ ప్రభుకు బిరుదు ప్రదానం చేయటం ఎంతో సముచితమని బివి వీరభద్రరావు, డేవిడ్ రాజు, వెంకటపతి, తదితరులు అంటూ ప్రసంగించి ఘనంగా సత్కరించి బిరుదు ప్రదానం చేశారు. అదే వేదికపై జరిగిన సినీ సంగీత విభావరి శ్రోతలను ముగ్ధులను చేసింది. విష్ణుప్రియ, పలు చిత్రాలలోని పాటలను రసరమ్యంగా వినిపించారు.

ప్రజల సమస్యల పరిష్కరిస్తా : ఎంపీ వల్లభనేని బాలశౌరి

విశాలాంధ్ర- గుడివాడ : కేంద్ర నిధులతో గుడివాడ ప్రజల సమస్యల పరిష్క రిస్తామని ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు. గురువారం స్థానిక ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాష్ట్ర గిడ్డంగులు సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్‌లతో కలసి ఎంపి బాలశౌరి మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యుడిగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాను. గుడివాడ సమస్యలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నా దృష్టికి తీసుకువస్తున్నారు. గుడివాడలో మూడు ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టాం. మెయిన్‌రోడ్, బైపాస్ రోడ్ల అభివృద్ధి రైల్వే అండర్ పాస్‌ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉండడంతో కేంద్ర నిధులతో గుడివాడ అభివృద్ధికి కృషి చేస్తున్నాం. గుడివాడ నియోజకవర్గంలో ఏడాదికి రెండు చొప్పున సిఎస్ఆర్ నిధులతో కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తాం. గుడివాడ - కంకిపాడు రోడ్డు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి కృషి చేస్తున్నాను. గుడివాడ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం జరుగుతుంది. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షురాలు షర్మిలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గుడివాడ : దేశంలో జరుగుతున్న మత ఘర్షణలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీనే కారణమని అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం భారతీయ జనతా పార్టీ నాయకులు స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దేశ ప్రధానిపై నిరాధార నిందలు మోపుడం దారుణమని షర్మిలపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా నాయకులు యర్రపోతు అర్జున్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొత్త కిరణ్, కొయ్యన శ్రీనివాసరావు, గంజి చక్రధర్, దిమ్మిటి రాజేంద్రవరప్రసాద్, పోలాసి సాయిరమేష్, బడుగు రాము, ఆముదాలపల్లి గోపి, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు సంఘటితంగా తమ హక్కులు సాధనకై పోరాడాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : మే డే సందర్భంగా కార్మికులు తమ హక్కుల రాజీలేని పోరాటం చేయాలని ఐఎఫ్ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రామకృష్ణ పిలుపునిచ్చారు. గాంధీనగర్ ఐఎఫ్ టి యు కార్యాలయం రైల్వేస్టేషన్ వద్ద మేడే జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ 139 సంవత్సరాల క్రితం 8 గంటల పని దినాలు కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన ఫలితంగా కార్మిక చట్టాలు వచ్చాయి తప్ప పాలకులు తమకు తాముగా ఇవ్వలేదు అన్నారు. కేంద్ర పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ తీసుకురావడానికి కార్పొరేట్ శక్తులు వత్తిడి కారణం అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి సొంత ఎజెండాను అమలు చేస్తున్నారు. ఇప్పటికైనా కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు కె.వి. రమణ, బిసి దబ్బాయ్ జిల్లా కార్యదర్శి షేక్ మిరావలి, పి ఓ దబ్బు నగర అధ్యక్షులు ఆసియా, ఐఎఫ్ టి యు నగర అధ్యక్షుడు కె. రవీంద్ర,అరుణోదయ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీను, ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం నగర కార్యదర్శి ఆర్. కనకరావు, నాని రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర - ఘంటసాల: కొడాలి శాఖ గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థుల చేత కథలు చెప్పించడం, పుస్తక పఠనం చేయించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు క్యారమ్స్, లూడో వంటి ఆటలు ఆడించటం జరిగింది ఈ కార్యక్రమాలను గ్రంథాలయ అధికారి యం సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఆంధ్ర ఎడ్ల పోటీల్లో తెలంగాణ విజయం

– రంగారెడ్డి జిల్లా జూనియర్ ఎడ్లకు ప్రథమ స్థానం
– దాచేపల్లిలో ముగిసిన రాష్ట్ర స్థాయి ఎడ్ల బల ప్రదర్శన, బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర–దాచేపల్లి : ఏపీలోని పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం దాచేపల్లిలో నిర్వహి స్తున్న రాష్ట్ర స్థాయి ఎడ్ల బల ప్రదర్శన బండ లాగుడు పోటీల్లో బుధవారం రాత్రి నిర్వ హించిన జూనియర్ విభాగం ఎడ్ల పోటీల్లో తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆర్ ఆర్ బుల్స్ (హైదరాబాద్) రోషన్ బాబుకు చెందిన ఎద్దులు ప్రథమ స్థానంలో నిలిచాయి. శ్రీవీర్ల అంకమ్మ తల్లి దేవస్థానం కొలుపుల తిరునాళ్ళ సందర్భ ంగా ఈ నెల 25 నుంచి జరుగుతున్న ఎడ్ల పోటీలు 30తో ముగిశాయి. అందులోవిజేత లకు గురువారం కమిటీ సభ్యులు నగదు బహు మతులు ఇచ్చారు. బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలెం నకు చెందిన అత్తోట శిరీష, శివకృష్ణ ఎడ్లకు ద్వితీయం, గుం టూరు జిల్లా తాడేపల్లి మండలం కుంచన పల్లిలోని బుర్రముక్క కౌసల్యారెడ్డి ఎడ్లకు తృతీయం, గుంటూరు గ్రామీణ మండలం లింగా యపాలెంనకు చెందిన యల్లం సాంబశివరావు ఎడ్లకు నాలుగో స్థానం, బాపట్ల జిల్లా చుం డూరు మండలం వేటపాలెం లోన అత్తోట శిరీష, శివకృష్ణ ఎద్దు, గుంటూరు జిల్లా కాకు మాను మండలం గార్లపాడులోని దొడ్డంపూడి గణేష్ ఎడ్లకు (కంబైండ్) ఐదోస్థానం, గుంటూరు గ్రామీణ మండలం లింగాయ పాలెంలోని యల్లం సాంబశివరావు ఎడ్లకు ఆరో స్థానం, గుంటూరు లోని సోమిశెట్టి ఆంజ నేయులు ఎడ్లకు ఏడో స్థానం లభించింది. వీరందరికీ వరుసగా రూ 60 వేల నుంచి రూ 10 వేల వరకు నగదు బహుమ తులను గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావు రూ. 2.10 లక్షలను ఇచ్చారు. వాటిని స్థానిక నేతలు తమ చేతుల మీదుగా విజేతలకు అందజేశారు. మునగా పెద ఆదినారా యణ, చిన ఆదినారాయణ షీల్డులను బహుకరి ంచినట్లు న్యాయ నిర్ణేత గూడా శ్రీనివాసరావు చెప్పారు.

పుస్తక పఠనం మేధోశక్తిని పెంచుతుంది

విశాలాంధ్ర–దుర్గి: పుస్తక పఠనం మేధో శక్తిని పెంపొందిస్తుందని దుర్గి శాఖా గ్రంథాలయ అధికారి పి.వేణు గోపి అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయం లో 4వ రోజు గురువారం వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో విద్యార్థులు పాల్గొని పుస్తకాలు చదువుకున్నారు. పాఠశాలల వేసవి సెలవుల్లో విద్యార్థులు గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.

సంపదలకు మూలం కార్మికుల స్వేదం : కన్నా

విశాలాంధ్ర–సత్తెనపల్లి: సత్తెనపల్లి పట్టణం వడ్డవల్లి సెంటర్ పోలే రమ్మ తల్లి గుడి వద్ద భవన కార్మికుల ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన జెండాను శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. ఈసందర్భంగా కన్నా మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించిన రోజే మేడే శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములు కూటమి ప్రభుత్వ పాలనలో కార్మికులు, కర్షకుల అభ్యున్నతికి కృషిచేస్తున్నాం. కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు చట్ట సవరణకు నిరసనగా విద్యుద్దీపాలు ఆపేసిన ముస్లింలు

విశాలాంధ్ర – దాచేపల్లి : ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు బుధవారం రాత్రి దాచేపల్లిలోని ముస్లిం సోదరులు తమ ఇళ్ళు, మసీదులు, దుకాణాలు, అన్ని రకాల వ్యాపార సంస్థల్లో పావు గంట సేపు విద్యుద్దీపాలు ఆపేసి తమ నిరసన వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును ఆమోదించిన కేంద్ర ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా లైట్లను ఆఫ్ చేసి శాంతియుతంగా చీకట్లో నిరసన తెలిపినట్లు జామియా మసీదు అభివృద్ధి కమిటీ నాయకుడు, అర్మాన్ జ్యూయలర్స్ యజమాని షేక్ మొహమ్మద్ జానీ తెలిపారు. దేశంలో 15 శాతానికి పైగా ఉన్న ముస్లింల భవితవ్యాన్ని అంధకారంలోకి నెట్టే వక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెనక్కు తీసుకునే వరకు శాంతియుత నిరసన కార్యక్రమాలు చేస్తూనే ఉంటామని పేర్కొన్నారు.

నిత్యావసరాలు అందజేత

విశాలాంధ్ర–చిలకలూరిపేట: చిలకలూరిపేట లోని ప్రముఖ స్వచంధ సేవా సంస్థ అసిస్ట్, హైదరాబాద్ లోని కేవీఎన్ సంస్థ ద్వారా చిలకలూరిపేట లోని సుభానినగర్ కు చెందిన 200 మంది ఒంటరి మహిళ లకు గురువారం రూ. 3లక్షలు విలువ కలిగిన బియ్యం, కందిపప్పు, నూనె గోధుమ పిండి ని ఉచితంగా పంపిణీ చేశారు. కేవీఎన్ సంస్థ నుండి అస్మా, ఎం విష్ణుప్రియ, అసిస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

విజ్ఞాన్స్ యూనివర్సిటీ నూతన రిజిస్ట్రార్‌గా డాక్టర్ పీఎంవీ రావు

విశాలాంధ్ర–గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్ యూనివర్సిటీ నూతన రిజిస్ట్రార్‌గా డాక్టర్ పీఎంవీ రావు గురువారం అధికారికంగా తన బాధ్యతలను స్వీకరించారు. యూనివర్సిటీ క్యాం పస్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముందుగా పూజా కార్యక్రమాలు నిర్వ హించి అనంతరం పదవీ బాధ్యతలు చేపట్టారు. రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ పీఎంవీ రావు విజ్ఞాన్స్ యూనివర్సిటీలో గడిచిన 26 సంవత్సరాలుగా పనిచేస్తూ విశేషమైన సేవలను అందించారు. అంతే కాకుండా విద్యా రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగి, ఆధునీకరణ, పరి పాలనలో పారదర్శకత, విద్యార్థులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యాలతో పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పీఎంవీ రావు మాట్లాడుతూ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరిం చడం ద్వారా తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. యూనివర్సి టీలోని అకడెమిక్, అడ్మినిస్ట్రేటివ్ కార్యకలాపాలను సమన్వయం చేసుకుని సమర్థవంతంగా పనిచేయడానికి కృషి చేస్తానన్నారు. బోర్డు, అకడెమిక్ కౌన్సిల్ సమావేశాల నిర్వహణ, యూజీసీ, ఏఐసీటీఈ, నాక్, ఎన్‌బీఏ వంటి సంస్థలకు ఎప్పటికప్పుడు అవసరమైన సమాచారాన్ని అందిస్తానన్నారు. యూనివర్సిటీ నిబంధనలు, విధానాలు, మార్గదర్శ కాలను రూపొందించడంలో ప్రత్యేక పాత్ర వహిస్తానన్నారు. యూని వర్సిటీను జాతీయ– అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా అభివృద్ధి చేస్తానని అన్నారు. వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, పాల్గొన్నారు.

ఉత్సాహంగా కొనసాగుతున్న వేసవి విజ్ఞాన తరగతులు

విశాలాంధ్ర–గుంటూరు కలెక్టరేట్ : ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథా లయ సంస్థ ఆధ్వర్యంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయం సమావేశ మంది రంలో 4వ రోజు గురువారం వేసవి విజ్ఞాన తరగతులు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు తరగతులు నిర్వహించారు. ఈ తరగతుల్లో విద్యార్థులకు కథలు చదవ టం, కథలు వినడం, మాథ్స్ క్లాస్, స్పోకెన్ ఇంగ్లీష్, దేశ భక్తి గీతాలు నిర్వహించారు. జూన్ 6వ తేది వరకు వేసవి శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులు రోజూ గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం, గ్రామర్, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, పెయిం టింగ్, పప్పెట్ మేకింగ్, పేపర్ క్రాఫ్ట్ నేర్చుకోవాలని కోరారు. గురు వారం 45 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపగ్రంథపాలకురాలు కె.రూబీ లక్ష్మి, లైబ్రేరియన్స్ కె.చిన్నపరెడ్డి, ఎన్.నాగిరెడ్డి, శాంతి భాయి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి రైతుల కల్లాల్లో మిర్చి దొంగతనం

విశాలాంధ్ర–మేడికొండూరు : రైతులు ఆరుగాలం చెమటోడ్చి పండించిన పంటలను ప్రకృతి విపత్తులతో పాటు దొంగల రూపంలో తమకు దక్కకుండా పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. మేడి కొండూరు మండలం సిరిపురం గ్రామంలో వెలనాటి శ్రీనివాసరావు రైతు తమ పొలంలో సుమారు 40 క్వింటాళ్ల మిరప పంటను కోసి కల్లాలలో ఆరబోసి ఎండబెట్టారు. ఎండిన మిర్చిని టిక్కీలలో నింపేం దుకు ఒక రాసిగా చేశారు. బుధవారం రాత్రి ఎండు మిరప రాశిలోని సుమారు 15 క్వింటాళ్ల కాయలు దొంగలు టిక్కీలలో నింపుకొని వెళ్లి నట్లు రైతు శ్రీనివాసరావు తెలిపారు. మిర్చి దొంగతనంపై మేడి కొండూరు పోలీసులకు ఫిర్యాదు చేస్తామని రైతు శ్రీనివాసరావు తెలిపారు.

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై ఉన్నత స్థాయి విచారణ జరపాలి : ఫాదర్ పూదోట చిన్నయ్య

విశాలాంధ్ర–గుంటూరు సిటీ: అంతర్జాతీయ సువార్తికుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చనిపో వడం రాష్ట్రానికి చెడ్డ పేరని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విచారణకు ఆదేశించడం అభినందనీయమని, ఆ చిన్న స్థాయి విచార ణలో నిజాలు వెల్లడి కాలేదని ఉన్నత స్థాయి విచారణను వేసి నిజాలు నిగ్గు తేల్చాలని, క్రైస్తవులకు ఆత్మవిశ్వాసం కల్పించాలని ఆర్‌సీఎం ఫాదర్ పూతోట చిన్నయ్య రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పాస్టర్ ప్రవీణ్ మృతి విషయంలో హైకోర్టు జడ్జి పర్యవేక్షణలో సీబీఐ దర్యాప్తు జరపాలని, పాస్టర్లు క్రైస్తవులు చర్చిల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని, గుంటూరు నగరంలో క్రైస్తవ సమాధుల తోటలకు స్థలాల మంజూరు చేయాలని కోరుతూ క్రైస్తవ ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యం లో స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట చేస్తున్న రిలే నిరాహార ప్రార్థన దీక్షలు గురువారం 9వ రోజుకు చేరుకున్నాయి. దళిత మహాసభ రాష్ట్ర కార్యదర్శి కొండ పల్లి విల్సన్ అధ్యక్షతన జరిగిన రిలే నిరాహార ప్రార్థన దీక్షల్లో ఫాదర్ పూదోట చిన్నయ్య పాల్గొని మాట్లాడుతూ ఒక అంతర్జాతీయ సువార్తికుడు చనిపోయిన సందర్భంలో వేసిన చిన్న విచారణలో నిజాలు వెలికి రాలేదని, క్రైస్తవులందరూ కూడా ఉన్నత స్థాయి విచార ణకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారని ఆయన తెలిపారు. ఆర్‌సీఎం బిషప్ చిన్న బత్తిని భాగయ్య సూచన మేరకు దీక్షలు సందర్శించి ఫాదర్ చిన్నయ్య, ఫాదర్ చింతపల్లి అబ్రహాములు క్రైస్తవుల రిలే దీక్షలకు సంఘీభావం తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమయం కేటాయిస్తే 26 జిల్లాల నుంచి అన్ని డినామినేషన్ల ఫాదర్లు, పాస్టర్లు, బిషప్ లు కలిసి సమస్యలపై వినతిపత్రం అందించటానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంపై క్రైస్తవులకి విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉందని, భారతదేశం లోని క్రైస్తవులంతా ముక్తకంఠంతో పాస్టర్ ప్రవీణ్ ది హత్య అని విశ్వసిస్తున్న సందర్భ ంలో తక్షణమే ఉన్నత స్థాయి విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. సామాజికవేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజసుందరబాబు మాట్లా డుతూ ఉన్నతాధికారులకు ఇచ్చిన వినతి పత్రాల మేరకు తదుపరి చర్యల నిమిత్తం రాష్ట్ర హోంశాఖకు పంపిచినట్టు రాష్ట్ర ప్రభు త్వం నుంచి గురువారం ఒక లేఖ అందినట్లు చెప్పారు. ఇది శుభ పరిణామంగా పేర్కొ న్నారు. పల్నాడు జిల్లా ఇద్వా నాయ కులు సోపాటి శాంతకుమారి, కుమ్మరిగుంట దీనమ్మ తదితరులు దీక్షల్లో పాల్గొని పెద్ద పెట్టునా తమ డిమాండ్లను నినాదం రూపంలో తెలిపారు. నేషనల్ దళిత క్రిస్టియన్ వాచ్ రాష్ట్ర అధ్యక్షురాలు గద్దె రత్నశ్రీ తొమ్మిదవ రోజు దీక్షలను పర్యవేక్షించారు.

నగరాభివృద్ధిలో బిల్డర్స్ భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర–గుంటూరు సిటీ: గుంటూరు నగరాభివృద్ధిలో బిల్డర్స్ భాగస్వాములు కావా లని, వారి సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలియచేశారు. గురువారం నగరం లోని నెరెడ్కో బిల్డింగ్ అసోసియేషన్ సభ్యులు మేయర్ ని నగర పాలక సంస్థ లోని ఆయన ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందజేసి, తదుపరి సమావేశం అయ్యి నగరంలో బిల్డర్స్ ఎదుర్కొ ంటున్న వివిధ సమస్యల పై చర్చించారు. మేయర్ మాట్లాడుతూ నగర లోని బిల్డర్స్ నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాల న్నారు. సమావేశంలో నెరెడ్కో ప్రెసిడెంట్ నాగవంశి, సెక్రటరీ శ్రీనాద్, ట్రెజరర్ అర్జున్ సాయి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.